# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

29.10.2025 బుధవారం Wednesday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 127 | పేజీలు : 8 Pages : 8 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana



రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.

9119949944

7897222788 - 7897222789


## హరీష్ రావుకు పితృవియోగం

### తండ్రి సత్యానారాయణ కన్నుమూత

### నివాళి అర్పించిన కెసిఆర్

- మంత్రులు పొన్నం కేటీఆర్, బిఆర్ఎస్ నేతల నివాళి
- సంతాపం తెలిపిన సీఎం రేవంత్, వైఎస్ జగన్

**హైదరాబాద్ :** సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఇంట విషాదం నెలకొంది. హరీశ్ తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూశారు. హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఆయన పార్థివ దేహాన్ని ఉంచారు. హరీశ్‌రావుకు పితృవియోగంపై కేసీఆర్, కేటీఆర్ సహా పలువురు బీఆర్ఎస్ నేతలు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు. ఆయన అంత్యక్రియలు మంగళవారం మధ్యాహ్నం ఫిల్మ్‌నగర్ మహాప్రస్థానంలో నిర్వహించారు. తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. తన బావతో తనకున్న అనుబంధాన్ని స్మరించుకుని, ఆయన మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు.

మిగతా 2 లో





# సినీ కార్మికులకు సర్కారు అండ

- టికెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆస్కార్ స్థాయికి సినీ పరిశ్రమను తీసుకెళ్లిన ఘనత మీదే
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :** ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం

మిగతా 2 లో

# మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటు

### శంకరన్న, చంద్రన్న, బండి ప్రకాశ్‌తో పాటు పలువురు

### 8మంది స్టేట్‌కమిటీ, ఇద్దరు సెంట్రల్‌కమిటీ మెంబర్లు

**డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట ఆత్మసమర్పణ**

**పుల్లూరిపై రూ.25లక్షలు, బండిపై రూ.20లక్షల రివార్డు**

**లొంగిపోయిన వారిని పూర్తిస్థాయిలో ఆదుకుంటాం: డీజీపీ**

మావోయిస్టు పార్టీకి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. మంగళవారం ఉదయం ఆ పార్టీ అగ్రనేత బండి ప్రకాశ్ లొంగిపోగా, మధ్యాహ్నం మరో కీలక నేత చంద్రన్న అలియాస్ పుల్లూరి ప్రసాదరావు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు వీరు అజ్ఞాతం వీడారు. జనజీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకున్నారు. కాగా, మావోయిస్టు పార్టీలో 40 ఏళ్లకు పైగా వివిధ స్థాయిల్లో చంద్రన్నపనిచేశారు.



**హైదరాబాద్ :** మావోయిస్టులకు మరో దెబ్బ తగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ. 25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్

మిగతా 2 లో

## తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు



- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

02

## ఆ రెండు పార్టీలను బొందపెట్టండి

- అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలి
- ప్రచారంలో ఎంపి ఈటెల రాజేందర్ పిలుపు

03





## విద్యా రంగంలో ఆదర్శం

- గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు
- వచ్చే ఏడు నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

03

## ఏఐ టెక్నాలజీతో అప్రమత్తం

- డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త
- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సిపి సజ్జనార్

03






## అప్పుల తెలంగాణలో పైసలెక్కడివి?

- 'యూఐడీఎఫ్' పథకం కింద రూ.2332 కోట్ల నిధులు
- రాష్ట్ర వాటా 583 కోట్లే.. 80 శాతం నిధులు కేంద్రానివే..
- ముఖ్యమంత్రి 'నేనే బిచ్చగాన్ని'.. నా దగ్గర పైసలెక్కడివనవట్టే.
- నిజామాబాద్ ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు

03



## ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

ఎయిరిండియా బస్సుకు అగ్నిప్రమాదం

తప్పిన పెను ప్రమాదం

04

# మావోయిస్టు అగ్రనేతల సరెండర్

మొదటి పేజీ తరువాయి



ప్రభాతలపై రూ.20 లక్షల రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబర్లు లొంగిపోయారు. 9మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10మంది స్టేట్ కమిటీ మెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ట్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడయ్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్ బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్న, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబర్ 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

మొదటి పేజీ తరువాయి

అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో..



ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


# పార్క్ స్థలానికి విముక్తి

**హైదరాబాద్,అక్టోబర్28:** అక్రమ కట్టడాలు కూల్చేవేతే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రా.. ఆ దిశగా దూసుకుపోతోంది. మంగళవారం నగరంలో వేర్వేరు చోట్ల ఆక్రమణలు తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. ఆయన ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్‌ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్క్ కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితిని పరిశీలించింది. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారని గ్రహించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కు చెందినవారు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదల అవసరాల కోసం కేటాయించబడిన ఈ లేఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ఎ÷-లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన హైడ్రా ఆక్రమణలు తొలగించి ఫెన్సింగ్ వేసింది.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

## 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు

## చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష



**హైదరాబాద్, అక్టోబర్ 28:** తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80 టీఎంసీల నీటిని తరలించేం దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు.



# హరీష్ రావుకు పితృవియోగం

మొదటి పేజీ తరువాయి

ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. సమాచారం తెలిసిన వెంటనే హరీశ్ రావును ఫోన్‌లో పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కోకాపేటలోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి, దివంగత సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. తన సోదరిని, కుటుంబ సభ్యులను ఓదార్చనున్నారు. భర్తను కోల్పోయిన అక్క లక్ష్మమ్మకు కేసీఆర్ ధైర్యం చెప్పారు. ఇక హరీశ్‌రావును గుండెలకు హత్తుకుని కేసీఆర్ ఓదార్చారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. తన్నీరు సత్యనారాయణ రావు కన్నుమూశారు. ఆయన పార్థివ దేహానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నివాళులర్పించారు. కోకాపేటలోని క్రిన్స్‌విల్లాస్‌లో ఉన్న ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సతీమణి శోభ.. హరీశ్ రావును ఓదార్చారు. సత్యనారాయణ రావు భౌతికకాయానికి నివాళులర్పించారు. అదేవిధంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్, నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్ రెడ్డి, బిగాల గణెశ్ గుప్తా, మెతుకు ఆనంద్, హరీశ్ రావును పరామర్శిం చారు. సత్యనారాయణ పార్థివ దేహానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు నివాళి అర్పించారు. అలాగే సిఎం రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. కటుఉంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఎపి మాజీ సిఎం జగన్ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీశ్‌రావు తండ్రి సత్యనారాయణరావు మృతి పట్ల ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా విచారం వ్యక్తం చేశారు. హరీశ్‌రావు తండ్రి మృతి పట్ల ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ రావు ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిన ప్రార్థించారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ జగన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడి సానుభూతి తెలియజేశారు.

# అప్పుల తెలంగాణలో పైసలెక్కడివి.?

## నిజామాబాద్ ఎంపీ అరవింద్ సంచలన వ్యాఖ్యలు



**జగిత్యాల, అక్టోబర్28:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మంగళవారం జగిత్యాలలో 'కాంగ్రెస్, బీఆర్ఎస్' పార్టీలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'అప్పు'ల తెలంగాణలో పైసలెక్కడివి.? స్వయాన మీ ముఖ్యమంత్రి 'నేనే బిచ్చగాన్ని' నా దగ్గర పైసలెక్కడివనవట్టే? ఇగ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికారంలో లేక .. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నిధులు తేలేక దిక్కులే సూడవట్టిరి. నేను తెచ్చిన-నేను తెచ్చినాని గూసులాడకుండ్రి.. ఆ నిధులు 80 శాతం కేంద్రం ఇచ్చినవే.. ఇదిగో సాక్ష్యాలంటూ అరవింద్ తీవ్ర విమర్శలు గుప్పించారు. 'యూఐడీఎఫ్' పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.2915.52 కోట్ల నిధులు మంజూరు చేశారని ఎంపీ పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర వాటా రూ.583.10 కోట్ల వాటా మాత్రమే అన్నారు.ఇక నిజామాబాద్ నియోజకవర్గానికి గాను కేంద్రం రూ.169.30 కోట్లు మంజూరు చేసిందన్నారు.ఇందులో కేంద్రం వాటా రూ.135 కోట్లు కాగా.. రాష్ట్ర వాటా కేవలం రూ.34.30 కోట్లు మాత్రమే అని పేర్కొన్నారు.ఇక నిజామాబాద్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల వారీగా పరిశీలిస్తే.. జగిత్యాలకు రూ.62.50 కోట్లు, కోరుట్లకు రూ.18.70 కోట్లు, మెట్ పల్లికి రూ.18.70 కోట్లు, ఆర్మూర్ కు రూ.18.70 కోట్లు, బోధన్ కు రూ.18.70 కోట్లు, నిజామాబాద్ కు రూ.32 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేశారని ఎంపీ అరవింద్ వివరించారు. నిధులేవీ.. నిధులేవీ.. నిధులెక్కడాని నీల్గిన నాయకులారా.. ఇదిగో ఇవే కేంద్ర నిధులు అని ఎంపీ విమర్శించారు. ఈ నిధులతో 'తాగునీరు'.. 'అండర్ గ్రౌండ్ డ్రైనేజీ'ల నిర్మాణం కోసం ఉపయోగిస్తారని ఎంపీ పేర్కొన్నారు.

# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

## లేదంటే కేటీఆర్, హరీష్ రావు వీడుతారా.. నవీన్ యాదవ్ సవాల్

**హైదరాబాద్, అక్టోబర్ 28:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ, ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

- పాలమూరు-రంగారెడ్డి పై నిర్లక్ష్యం
- జిల్లా ప్రజలు రేంవత్‌ను క్షమించరు
- ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు
- జాగృతి జనంబాటలో కవిత డిమాండ్



**మహబూబ్‌నగర్, అక్టోబర్ 28:** సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు. వందల ఎకరాలు ఉన్న వారు కూడా నీళ్లు లేక వలస పోయారని ఆనాటి రోజులను గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారానీటి సమస్యలను అధిగమించామని చెప్పారు. కృష్ణా నది నీళ్లను వినియోగించుకోవాలని పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ ను కేసీఆర్ చేపట్టారని తెలిపారు. ఉదండాపూర్ రిజర్వాయర్ సహా అన్ని పనులు 80 శాతం వరకు అప్పుడే పూర్తయ్యాయని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రేవంత్ రెడ్డి గెలిచి కూడా రెండేళ్లు అయ్యిందని చెప్పారు. ఇప్పటి వరకు ప్రాజెక్ట్ పనులను పూర్తి చేయటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ కోసం భూములు ఇవ్వటానికి ఇక్కడి ప్రజలు పెద్ద మనసు చేసుకొని ఒప్పుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# 17శాతం ఉన్నా సీఎంగా అవకాశమేదీ




- ఎన్‌డిఎ, ఇండియా కూటముల మోసపూరిత రాజకీయం
- బీహార్ ఎన్నికల ప్రచారంలో ఓవైసీ విమర్శలు

**పాట్నా, అక్టోబర్ 28:** బిహార్ జనాభాలో 17 శాతం మైనారిటీలు ఉన్నప్పటికీ ముస్లిం ముఖ్యమంత్రి ఎందుకు లేరని ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. ఇటు ఎన్డీయే, అటు 'ఇండియా' కూటమి ముస్లింలను మోసగిస్తున్నాయని విమర్శించారు. గోపాల్ గంజ్ నుంచి బిహార్ ఎన్నికల ప్రచారానికి ఒవైసీ మంగళవారంనాడు శ్రీకారం చుట్టారు. రాష్ట్రంలోని 32 నియోజకవర్గాల్లో ఎంఐఎం పోటీ చేస్తోంది. 'రాష్ట్ర జనాభాలో 17 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ముస్లింలు ఎందుకు సీఎం కాకూడదు? జనాభాలో 3 శాతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పదవి ఇస్తామని హామీ ఇస్తే దానితోనే సరిపుచ్చుకోవాలని అనుకుంటున్నారు' అని ఒవైసీ అన్నారు. ఉప ముఖ్యమంత్రి అభ్యర్థిగా నిషాద్ నేత ముఖేష్ సహానిని ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ ఇటీవల ప్రకటించారు. సమాజంలోని ఇతర వర్గాలతో పాటు ముస్లింలకు కూడా ఉప ముఖ్యమంత్రి పదవి కల్పిస్తామని హామీ ఇచ్చారు.బీజేపీపై మైనారిటీల్లో ఉన్న భయాన్ని ఆసరాగా తీసుకుని కాంగ్రెస్, ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలు ముస్లిం ఓట్లకు గాలం వేస్తున్నాయని, అయితే ఈ పార్టీలు బీజేపీని అడ్డుకోలేవని ఒవైసీ అన్నారు. టిక్కెట్ల పంపిణీలో జనాభా ప్రాతిపదికన టిక్కెట్లు ఇవ్వలేని అవకాశవాద పార్టీల మాయలో పడవద్దని అన్నారు. ముస్లిం కమ్యూనిటీ సొంతంగా నాయకత్వాన్ని పటిష్టం చేసుకోవాలని సూచించారు. కేంద్రంలోని బేజీపీపైనా ఒవైసీ విమర్శలు గుప్పించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నివర్గాల ప్రగతి కోసం పాటుపడుతున్నామని చెబుతుంటారని, కానీ ఆయన పార్టీ ఒక్క ముస్లింకు కూడా ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదని ఆక్షేపణ తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సైతం పదపదే చొరబాటుదారుల ప్రస్తావన చేస్తూ మైనారిటీలను విమర్శిస్తుంటారని, ఇంతపెద్ద ఎస్ఐఆర్ చేపట్టి ఎంతమంది చొరబాటుదారులను నిలువరించారో చెప్పాలని అన్నారు. అమిత్‌షా మంత్రిత్వ శాఖ పరిధిలోని బీఎస్ఎఫ్ దేశ సరిహద్దులో మోహరించి ఉండగా చొరబాట్లు ఎలా కొనసాగుతున్నాయో చెప్పాలన్నారు. ఈ అంశాలపై అసెంబ్లీలో బిహార్ ముస్లింలు నిలదీయాలను కుంటే ఎఐఎంఐఎం పతంగి గుర్తుకు ఓటేయాలని కోరారు. మోదీ మనసు అహ్మదాబాద్‌పై, నితీష్ మనసు రాజ్‌గిర్‌పై, లాలూ మనసు ఆయన కొడుకుపైనా ఉంటుందని, సామాన్య ప్రజానీకం గురంచి వారికి ఆలోచనే లేదని ఒవైసీ విమర్శించారు.

# జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెట్టండి

- కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌లతో ఒరిగేదేమీ లేదు
- అభివృద్ధి కావాలంటే బిజెపి అభ్యర్థిని గెలిపించాలి
- ప్రచారంలో ఎంపి ఈటెల రాజేందర్ పిలుపు



**హైదరాబాద్,అక్టోబర్28:** జూబ్లీహిల్స్ అంటే హైదరాబాద్‌లో రిచెస్ట్ ప్లేస్ కానీ ఈ నియోజకవర్గం లోని బస్తీల ప్రజల బాధలు మాత్రం వర్ణనాతీతమని మల్కాజ్‌గిరి ఎంపీ, బీజేపీ నేత ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం ఆయన నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌లో ఆ రెండు పార్టీలను బొందపెడితేనే చలనం వస్తుందని ప్రజలకు సూచించారు. పెన్షన్లు రావాలన్నా, డబుల్ బెడ్ రూం ఇళ్లు రావాలన్నా, మురికి కాలువలు కట్టాలన్నా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే వారి మెడలు వంచి బీజేపీ కొట్లాడుతుందని ఎంపీ ఈటల స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి ఓటు వేయాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దీపక్ రెడ్డి ఇప్పటికే ఇక్కడ పోటీ చేసి ఉన్నారని గుర్తు చేశారు. ఆ క్రమంలో ఆయన అందరికి సుపరిచితుడన్నారు. తాను మూడవ రోజు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నానన్నారు. అయితే పేరుకే జూబ్లీహిల్స్.. పారే మురికి కాలువలు, కంపు వాసనలు, గతుకుల రోడ్లు ఏ పేదవాడిని కదిలించినా మమ్మల్ని పట్టించుకునే వారే లేరని ఆవేదన చెందుతున్నారని తెలిపారు. భర్త చనిపోయి ఐదేళ్లు అయినా.. 65 ఏళ్ళు దాటినా తమకు పెన్షన్ రావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ఇస్తామంటూ మోసం చేసిందని.. ఇవన్నీ ఇస్తారని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ఆ పార్టీ సైతం తమను మోసం చేసిందని ప్రజలు మండిపడుతున్నారని చెప్పారు. పెన్షన్లు లేవు, ఇళ్లు లేవు, మురికి కాల్వలు సరిగా లేవు, తాగే నీరు సైతం సరిగ్గా రావడం లేదని బస్తీల ప్రజలు చెబుతున్నారన్నారు. బిఆర్ఎస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టామని.. కాంగ్రెస్ పార్టీకి సైతం అదే గతి పడుతుందని వారు అంటున్నారని చెప్పారు. 40 ఏళ్ల క్రితం ఎలా ఉందో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అలాగే ఉందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. మంత్రుల మధ్య సమన్వయం లేదని చెప్పారు. మంత్రులకు డబ్బులు సంపాదించుకోవడానికి, దోచుకోవడానికే సమయం సరిపోతుంది తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ప్రజల సమస్యలపై అసెంబ్లీ వేదికగా కొట్లాడుతున్నది బీజేపీ మాత్రమేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు. ఆ క్రమంలో ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు. తమ పార్టీ కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, లీడర్లు ఇలా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రచారం చేస్తున్నారని గుర్తు చేశారు.



# విద్యా రంగంలో ఆదర్శం

## గేమ్‌ఛేంజర్‌గా యంగ్ ఇండియా స్కూళ్ల ఏర్పాటు

## వచ్చే ఏడునుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్

## డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం,అక్టోబర్28 :** రాష్ట్ర విద్యా వ్యవస్థను గేమ్ చేంజర్‌గా మార్చే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా మధిర క్యాంపు కార్యాలయంలో విద్యాశాఖ ఉన్నతాధికారులతో విద్యా రంగంపై ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. విద్యా రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ నిలవాలన్న దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని చెప్పారు. ఆ దిశగా ఆర్థికశాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు.గ్రామీణ యువత పోటీ పరీక్షల కోసం దూరప్రాంతాలకు వెళ్లి ఖర్చులు పెట్టాల్సిన అవసరం లేకుండా ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. డిజిటల్ లైబ్రరీ, నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్‌లైన్ కోచింగ్, పోటీ పరీక్షలకు అవసరమైన మొత్తం స్టడీ మెటీరియల్ ఈ సెంటర్లలో అందుబాటు లోకి తీసుకొస్తామన్నారు. ఖమ్మం జిల్లాలో ఐదు ప్రదేశాల్లో ఇవి ప్రారంభించేందుకు చర్యలు వేగవంతం చేశామని చెప్పారు. పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ అందించేందుకు కూడా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని భట్టి ప్రకటించారు. మారుతున్న పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లుగా, పాలిటెక్నిక్ కళాశాలలను ఇంజనీరింగ్ కళాశాలలుగా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి మండలంలో మూడు ప్రభుత్వ పాఠశాలలను మోడల్ స్కూళ్లుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మౌలిక వసతులు, బోధనా సౌకర్యాలు పెంచుతున్నామని స్పష్టం చేశారు. ప్రతి పది గ్రామాలకు ఒక పాఠశాలను గుర్తించి అప్‌గ్రేడ్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఇంటర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని స్థానిక సీఎస్ఆర్ నిధుల ద్వారా అందించే విధంగా సూచనలు ఇచ్చామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల పైన సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసి విద్యుత్‌లో స్వయం సమృద్ధిని సాధించేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

# ఎరువుల కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ

## కంపెనీలకు రూ.37,952 కోట్ల చెల్లింపులు

## కేంద్ర కేబినేట్ నిర్ణయంపై కిషన్ రెడ్డి వివరణ



**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** ఎరువుల ఉత్పత్తి కంపెనీలకు న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలన్న కేంద్ర కేబినెట్ నిర్ణయంపై.. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం గత 11 ఏళ్లుగా కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఈ క్రమంలో మంగళవారం కేంద్ర కేబినెట్ మరో చారిత్రక నిర్ణయం తీసుకుందని తెలిపారు. రైతులపై ఎరువుల ధరలు భారం పడకుండా, ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రూ.37,952 కోట్ల న్యూట్రియంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. అంతర్జాతీయంగా వివిధ కారణాలతో ఎరువుల ధరలు విపరీతంగా పెరుగుతున్నప్పటికీ.. ఈ ధరల ప్రభావం ఏమాత్రం రైతులపై పడకుండా చర్యలు తీసుకుంటోందని చెప్పుకొచ్చారు. ఈ ప్రయత్నంలో భాగంగా.. ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై పడుతున్న భారాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తోందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో ఇవాళ సమావేశమైన కేంద్ర కేబినెట్.. 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి.. డై అల్యూమినియం ఫాస్పేట్ , మోనో అల్యూమినియం ఫాస్పేట్ , మ్యూరియేట్ ఆఫ్ పొటాష్ , ట్రిపుల్ సూపర్ ఫాస్పేట్ , 3 గ్రేడ్స్ ఆఫ్ సింగిల్ సూపర్ ఫాస్పేట్ , పొటాష్ డెరైవ్డ్ మొలాసెస్ , అల్యూమినియం సల్ఫేట్ వంటి దాదాపు 28 ఫెర్టిలైజర్స్‌ను ఉత్పత్తి చేసే కంపెనీలకు న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ అమలు చేయాలని నిర్ణయించిందని వివరించారు కిషన్‌రెడ్డి. ఇందుకోసం.. అంతర్జాతీయంగా పెరిగిన ధరలతో ఈ ఎరువుల ఉత్పత్తి కంపెనీలపై భారం పడకుండా.. రబీ సీజన్ కోసం రూ.37,952 కోట్లు కేటాయిస్తున్నట్లు కేబినెట్ నిర్ణయించిందని వెల్లడించారు. ఇది ఎరువులు ఉత్పత్తి కంపెనీలకు కూడా భారం పడకుండా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని చెప్పుకొచ్చారు.

# ఎఐ టెక్నాలజీతో అప్రమత్తం

## సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సిపి సజ్జన్నార్

**హైదరాబాద్, అక్టోబర్ 28:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, క్షిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఎఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త ? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


## సంపాదకీయం



# ఎల్ఐసీ ఉనికికే ప్రమాదం!

అదానీతో మోడీ బంధం ఎంతో బలమైనది. అది ఫెవికాల్ లాంటిది. దానిని విడదీయడం అంత సులువు కాదు. గత పదేళ్లుగా ఇది రుజువైన విషయం. ఆదానీ కంపెనీపై వరుసగా విమర్శలు వస్తున్నా ..ఏనాడూ చర్యలు తీసుకోలేదు. సరికదా ఖండించడానికి కూడా ప్రధాని మోడీ పెదవి విప్పలేదు. ఆదానీ వ్యవహారంపై గతంలో పార్లమెంట్ స్తంభించింది. ఆదానీ గ్రూపు ఆర్థిక అవకతవకలు, అమెరికా సంస్థ ఆరోపణలు అలా ఉండగానే తాజగా ఆ కంపెనీకి ఎల్ఐసి మొత్తాన్ని ధారపోసారు. గుట్టుచప్పుడు కాకుండా వ్యవహారం నడిచింది. ప్రతిష్టాత్మక ప్రభుత్వరంగ సంస్థ అయిన భారత జీవిత బీమా సంస్థ ఎల్ఐసిని అదానీ ప్రయోజ నాల కోసం కేంద్ర ప్రభుత్వం బలి పెట్టడంపై వస్తున్న విమర్శలను సైతం పట్టించుకోవడం లేదు. అంటే ప్రధాని మోడీ తన ప్రధాని పదవిని అడ్డం పెట్టి ఆదానీకి అండగా నిలబడ్డారని వేరుగా చెప్పనక్కరలేదు. కోట్లాదిమంది పాలసీదారుల, ఉద్యోగుల, అధికారుల ప్రయోజనాలను అదానీ వ్యాపార కాంక్షకు సమిధలు చేయడం అమానుషం. నిజానికి గతంలోనే ఎల్ఐసిని ప్రైవేటీకరించాలని చూశారు. దీనిపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వచ్చాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సైతం ప్రైవేటీకరణకు రంగం సిద్దం చేశారు. కానీ బిజెపికి పూర్తి మెజార్టీ రాకపోవడం, ఎపిలో చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడడంతో ఆగిపోయింది. ఎల్ఐసిని ప్రైవేటీకరిస్తే ఆదానికి అప్పగించేవారేమో అన్న అనుమానాలు ఇప్పుడు కలుగుతున్నాయి. దేశీయంగా ఉన్న కంపెనీలను ఇలా తన తాబేదార్లకు కట్టబెట్టే కుట్ర లోపాయకారిగా జరుగుతున్నదని ప్రజలు గుర్తించాలి. ఎల్ఐసి మొత్తాలను ఆదానికి అప్పుగా బదిలీ చేయడంపై దేశంలో అప్పుడే నిరసనలు మొదలయ్యాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలుగు రాష్ట్రాల్లో లెఫ్ట్ నేతలు కూనంనేని సాంబశివరావు, బివి రాఘవులు వంటివారు, మరికొందరు నిరసనల గళం విప్పారు. బీహార్ ఎన్నికల సందడిలో ఇదంతా గుట్టుచప్పుడు కాకుండా సాగిపోతోంది. సామాన్యుల చెమట చుక్కలే పెట్టుబడిగా ఎదిగిన ఎల్ఐసికి చెందిన వేల కోట్ల రూపాయల మొత్తాన్ని అదానీ గ్రూపునకు గుట్టుచప్పుడు కాకుండా మళ్ళించేందుకు అత్యున్నత స్థాయిలో కుట్ర జరిగిందన్నది చెప్పకనే చెప్పవచ్చు. అమెరికా నుండి వెలువడే 'వాషింగ్టన్ పోస్ట్' పత్రికలో ఈ కథనం తొలుత రావడం గమనార్హం. అంతర్జాతీయంగా విత్తసంస్థలు అదానీకి అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం 3.9 మిలియన్ డాలర్లు అంటే 33 వేల కోట్ల రూపాయలను అదానీ గ్రూపునకు మళ్లించడానికి సిద్ధమైందని వార్తలు వచ్చాయి. ఇందులో భాగంగానే అదానీ పోర్ట్స్ అనుబంధ సంస్థ రుణాల రీఫైనాన్స్ కోసం జారీ చేసిన 585 బిలియన్ డాలర్ల దాదాపు రూ.5,000 కోట్లు బాండ్లను ఎల్ఐసి కొనుగోలు చేసింది. 'అదానీపై లంచం, మోసం ఆరోపణలపై అమెరికా కోర్టుల్లో కేసులు నమోదైన విషయం తెలిసిందే. దీంతో అనేక అమెరికా, యూరోపియన్ బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి వెనుకాడాయి. కానీ.. భారత ప్రభుత్వం మాత్రం అదానీ కోసం ప్రత్యేక ఆర్థిక మద్దతు ప్రణాళికను రూపొందించిందని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొంది. ఆర్థిక సేవల విభాగం (డిఎఫ్ఎస్), ఎల్ఐసి నుండి పొందిన అంతర్గత పత్రాలు సహా అధికారులు, బ్యాంకర్లతో ఇంటర్వ్యూల ఆధారంగా ప్రభుత్వం ఈ నిధుల మళ్లింపునకు ఏ విధంగా పాల్పడిందో గుర్తించామని వాషింగ్టన్ పోస్ట్ పేర్కొందంటే పథకం ఎంత పకడ్బందీగా రూపొందించారో తేటతెల్లమవుతుంది. ఆదానీ పోర్ట్సు అప్పటికే తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించడం కోసం బాండ్లను జారీ చేయాలని నిర్ణయించుకున్న సమయంలోనే ఉన్నత స్థాయిలో ఎల్ఐసి నిధుల తరలింపునకు సంబంధించిన ప్రణాళిక సిద్ధమైందని అర్థం అవుతోంది. మే 30వ తేదీన అదానీ పోర్ట్సు విడుదల చేసిన మొత్తం బాండ్లను ఎల్ఐసి కొనేసింది. అదానీ గ్రూపు షేర్లు, బాండ్లు కొనడానికి విదేశీ విత్త సంస్థలేవీ సిద్ధం కాని నేపథ్యంలో భారత ప్రభుత్వరంగ బీమా సంస్థచేత కొనిపించి, అదానీ గ్రూపునకు విశ్వసనీయత కల్పించాలన్నదే ఆ పథకంలో భాగంగా అర్థం చేసుకోవచ్చు. ఆ పాచిక పారింది కనుకనే అంతకు ముందు వెనక్కి తగ్గిన అమెరికా సంస్థ ఏథెన్ ఇన్సూరెన్స్ జూన్‌లో 750 మిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6,650 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఆదానీ ఆర్థిక అక్రమాలు, అవినీతిపై 2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ వరుస రిపోర్టులను విడుదల చేసింది. అదానీ కృత్రిమంగా తన కంపెనీల షేర్లను పెంచుకుంటున్నారని.. డొల్ల కంపెనీలతో పన్నులు ఎగ్గొడుతున్నారని విశ్లేషించింది. అదానీ కంపెనీలు ప్రమాదకర అప్పుల్లో ఉన్నాయని కూడా వెల్లడించిన విషయం తెలిసిందే. దీనికి తోడు తాజాగా వాషింగ్టన్ పోస్ట్ రిపోర్ట్ ఇటు ప్రభుత్వ వర్గాల్లోనూ, అటు ఇన్వెస్టర్లు, కార్పొరేట్ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చకు దారి తీసింది. అయితే అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులకు సంబంధించి తమపై ఎవరి ఒత్తిళ్లు లేవని ఎల్ఐసి పేర్కొంది. బోర్డు ఆమోదించిన విధి విధానాల మేరకే తాము పెట్టుబడులు పెడతామని, వాటిపై తమదే తుది నిర్ణయమని బుకాయించింది. అందువల్ల ఎల్ఐసిలో ఏం జరుగుతుందో దేశ ప్రజలకు తెలపడం ప్రభుత్వ బాధ్యత. ఈ వ్యవహారంపై పార్లమెంటరీ కమిటీతో విచారణ జరిపించడం అవసరమన్న డిమాండ్‌ను కూడా ఆమోదిం చాలి. ఇంతపెద్ద మొత్తంలో వ్యవహారం గుంభనంగా సాగడాన్ని అడ్డుకోవాలి. ఎల్ఐసిని మరోమారు ప్రైవేట్ రంగానికి అప్పగించే కుట్రలో కూడా ఇదో భగంగా చూడాలి. అందుకోసం ప్రభుత్వంపై ప్రజల ఒత్తిడి పెరచాలి. పాలకుల కార్పొరేట్ అనుకూల నిర్ణయాలపై నిలదీయాలి. లేకుంటే ప్రభుత్వరంగ సంస్థలు ప్రైవేట్ కావడం ఖాయం. దీనిపై విపక్ష కాంగ్రెస్ గట్టిగా నిలబడాలి. నిజానిజాలను వెల్లడించేందుకు పోరాటం చేయాలి. ఓట్ చోరీ పక్కన పెట్టి ఎల్ఐసిని రక్షించే పోరాటానికి దిగాలి. అందుకు దేశంలోని ప్రజలు కూడా అడుగులు వేయాలి.

# డాక్టర్ ఆత్మహత్య కేసులో కొత్త విషయాలు

- ప్రశాంత్ బంకర్ అనే టెక్కీకి కూడా భాగస్వామ్యం
- ఆ దిశగా పోలీసుల ముమ్మర దర్యాప్తు



**ముంబై, అక్టోబర్ 28:** మహారాష్ట్రలోని సతారా జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న మహిళా డాక్టర్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. వైద్యురాలి ఆత్మహత్య కేసును కొలిక్కి తీసుకొచ్చేం దుకు పోలీసులకు కీలకమైన ఆధారాలు లభించాయి. ఎస్సై గోపాల్ బదానే తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ అరచేతిపై సూసైడ్ నోట్ రాసి ఆమె ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఈ మేరకు సూసైడ్ నోట్ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు మరికొన్ని ఆధారాలు దొరికాయి. డాక్టర్ ఆత్మహత్యకు కారణమని భావిస్తున్న ప్రశాంత్ బంకర్ అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె ఎప్పటి కప్పుడు మెసేజ్‌లు చేసినట్లు పోలీసులు గుర్తించారు. డాక్టర్ సూసైడ్ చేసుకోవడానికి ముందు మానసికంగా చాలా కుంగిపోయి చనిపోయి ఉంటుందని భావిస్తున్నారు. ఇటీవల సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ ఇంట్లో మహిళా డాక్టర్ పూజకు హాజరయ్యిందని.. కానీ అక్కడ గొడవ జరిగిన తర్వాత ఆమె అక్కడినుంచి వెళ్లి హోటల్‌లో చేరి, తీవ్ర మనోవేదనతో ఉరి వేసుకొని చనిపోయిందని తెలిపారు. సతారా పోలీసు విభాగానికి చెందిన ఎస్సై గోపాల్ బదానే పలుమార్లు తనపై లైంగిక దాడి చేశాడని ఇప్పటికే ఆమె సూసైడ్ నోట్‌లో తెలిపింది. మరో వ్యక్తి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ప్రశాంత్ బంకర్ మానసికంగా వేధింపులకు గురిచేశాడని ఆమె ఆరోపించింది. దర్యాప్తులో భాగంగా పోలీసులు వీరిద్దరినీ అరెస్ట్ చేయగా.. కేసు విచారణ కొనసాగు తుంది. మహారాష్ట్ర మహిళా సంఘం చైర్‌పర్సన్ రూపాలి చకాంకర్ మాట్లాడుతూ.. బంకర్ ఇంట్లో వైద్యురాలు లక్ష్మీ పూజకు హాజరై, అక్కడ ఫోటోలు తీసుకునే విషయంలో గొడవలు జరిగాయని తెలిపారు. తర్వాత డాక్టర్ అక్కడి నుంచి వెళ్లిపోయిందని.. బంకర్ తండ్రి ఆమెను తిరిగి తీసుకురాగానే, ఆమె మరోసారి హోటల్‌కు వెళ్లిపోయిందని చెప్పారు. ఇదే విషయాన్ని పోలీసు అధికారి తుషార్ దోషి కూడా ధృవీకరించారు.

# ఢిల్లీ విమానాశ్రయంలో తప్పిన ముప్పు

### ఎయిరిండియా బస్సుకు అగ్నిప్రమాదం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 28:** దేశ రాజధాని ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియా బస్సు దగ్ధమైంది. విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎయిర్‌క్రాఫ్ట్ రెస్క్యూ సిబ్బంది, అగ్నిమాక సిబ్బంది వెంటనే మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన జరిగినప్పటికీ ఆ సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. గ్రౌండ్ హ్యాండిలర్స్‌కు చెందిన బస్సు మధ్యాహ్నం సమయంలో మంటల్లో చిక్కుకుందని, అయితే ఏఆర్ఎఫ్ఎఫ్ నిపుణుల బృందం రెండు నిమిషాల్లోనే మంటలను అదుపు చేసిందని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ అధికారిక 'ఎక్స్' ఖాతాలో తెలియజేసింది. ఘటన సమయంలో బస్సులో ఎవరూ లేకపోవడంతో ఎవరికీ నష్టం జరగలేదని తెలిపింది. విమాన సర్వీసులు యథాప్రకారం నడుస్తున్నాయని తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రత తమకు అత్యంత ప్రాధాన్యమని పేర్కొంది.



# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

### పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల ● మరింతగా తగ్గుతుందన్న అంచనాలు

**హైదరాబాద్, అక్టోబర్ 28:** దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ.1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

### 8వ వేతన సవరణ కమిషన్‌కు కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 28 :** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

# శాతవాహనకు ఇక జనగామలో స్టాప్

**హైదరాబాద్, అక్టోబర్ 28 :** ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. విజయవాడ- సికింద్రాబాద్- విజయవాడ మధ్య రెగ్యులర్‌గా సర్వీసులందిస్తోన్న శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు అదనపు స్టాపేజీ కల్పిస్తున్నట్లు ప్రకటించింది. అక్టోబర్ 30 నుంచి ప్రయోగాత్మకంగా ఈ రైలు జనగామ రైల్వే స్టేషన్‌లో ఆగుతుందని తెలిపింది. విజయవాడ-సికింద్రాబాద్ (12713) శాతవాహన సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఉదయం క నిమిషం పాటు; సికింద్రాబాద్- విజయవాడ రైలు (12714) సాయంత్రం 5.19/5.20 గంటల మధ్య జనగామ రైల్వే స్టేషన్‌లో ఒక నిమిషం పాటు ఆగుతుందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్వో ఎ.శ్రీధర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# బీహార్‌లో ఇంటికో ఉద్యోగం

### అధికారంలోకి రాగానే అమలు ● మహాఘట్‌బంధన్ మేనిఫెస్టో విడుదలలో తేజస్వి

**పాట్నా, అక్టోబర్ 28:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ మంగళవారం నాడు విడుదల చేసింది. 'బిహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర'అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ మేనిఫెస్టోను విడుదల చేశారు. 'నూతన, అభివృద్ధి చెందిన బిహార్' తమ విజన్ అంటూ ప్రకటించింది. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది. తేజస్వి యాదవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్డీయే నేతల ప్రసంగాలు వినే ఉంటారని, ఒక్క నేత కూడా బీహార్‌ను ఎలా ముందుకు తీసుకువెళ్తారో చెప్పడం లేదని అన్నారు. నితీష్‌కుమార్‌ను ఎన్డీయే కీలుబొమ్మగా పేర్కొన్నారు. బిహార్ సీఎం నితీష్‌కుమార్‌ను ఎన్నికల కోసమే బీజేపీ వాడుకుం టోందని, నితీష్ బిహార్ సీఎం కారని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఇప్పటికే ధ్రువీకరించారని, ఎన్నికల తర్వాత బీజేపీ నితీష్‌ను సీఎం చేసే ప్రసక్తే లేదని అన్నారు. ఇండియా కూటమి తనను సీఎం అభ్యర్థిగా ప్రకటించిందని, కానీ ఎన్డీయే ఒక్క మీడియా సమావేశంలో కూడా తమ సీఎం అభ్యర్థి ఎవరో ప్రకటించలేదని అన్నారు. కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ సందర్భంగా మాట్లాడుతూ, మహాగట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థిని ముందుగా తామే ప్రకటించామని, ఇప్పుడు ఎన్నికల మేనిఫెస్టోను కూడా మొదటగా తాము విడుదల చేశామని చెప్పారు. దీనిని బట్టే బిహార్ విషయంలో తామెంతో కృతనిశ్చయంతో ఉన్నామో అర్థం చేసుకోవచ్చన్నారు. తొలి రోజు నుంచి బిహార్‌కు ఏమి చేయదలచుకున్నామో డిసైడ్ చేసుకున్నామని, బిహార్‌కు తిరిగి పట్టాలపైకి తీసుకువస్తామని చెప్పారు. మహాగట్‌బంధన్ 'ప్రాణ పత్ర' కోసం బిహార్ రాష్ట్రం ఎదురుచూస్తోందని, ఈరోజు తమకు శుభదినమని అన్నారు. మహాగట్‌బంధన్ ఉప ముఖ్యమంత్రి అభ్యర్థి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ చీఫ్ ముఖష్ సహానీ మాట్లాడుతూ, నవీన బీహార్ కోసం సంకల్ప పత్రాన్ని ఈరోజు విడుదల చేశామని, రాబోయే 30-35 సంవత్సరాల పాటు బిహార్ ప్రజలకు సేవలందిస్తామని చెప్పారు. ప్రజల ఆకాంక్షలను తాము నెరవేరుస్తామని, ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని వాగ్దానం చేశారు. రాష్ట్ర ప్రజలంతా మహాగట్‌బంధన్‌కు మద్దతుగా నిలుస్తున్నారని చెప్పారు. ఎన్డీయేకు ఎలాంటి సంకల్పం లేదని, రాష్ట్రంలో ప్రభుత్వాన్ని హాగట్‌బంధన్ ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



నేటి సాక్షి
TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
బుధవారం 29 అక్టోబర్ 2025 కరీంనగర్


# అయ్యో.. అంజన్న!





- వీరాంజనేయా! నీకేం గతిపట్టిందయా!?
- మేడిపల్లి శివారులో 'అనాథ'లా మారిన 'ఆంజనేయుడి' విగ్రహం
- వందల ఏళ్ల క్రితం నాటిదిగా గుర్తింపు
- విగ్రహాన్ని పట్టించుకోకుండా భవనాలు కట్టుకుంటున్న జనాలు

**నేటి సాక్షి, మేడిపల్లి (రాధారపు నర్సయ్య)**

**చిరకాలం ఆశ్రయం కోరిన భక్తులను ఆశీర్వదించి కంటికి రెప్పలా కాపాడే 'చిరంజీవుడతను'.! ముష్కరులను తుదముట్టించే 'వీరాంజనేయుడతను'.! కానీ, వందల ఏళ్ల నుంచి ఊరవతల ఎవరూ లేని 'అనాథ'లా అన్యాక్రాంతంగా పడి ఉన్నాడు.! అతని అవసరమున్న వారెవరో ఆయనకు 'సింధూరం' పూసి పూజించి మరిచినట్టున్నరు.**

ఇప్పుడు చెట్ల మధ్య దిక్కూ దివాణం లేక.. పట్టించుకునే భక్తుడు లేక 'వానకు నానిపోతున్నడు'.! 'చలికి వణికిపోతున్నడు'.! 'ఎండకు ఎండిపోతున్నడు'.! అందుకే అన్నరేమో.? ఊరు కాలిపోతేనేం.. 'హన్మాండ్లు' బయటే ఉన్నాడని.! జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రంలోని భీమారం వెళ్లే తోవలో ఈ 'వీరాంజనేయుడి' విగ్రహం చెట్లపొదల్లో పడి ఉంది.! పూజలు.. పునస్కారాలకు నోచుకోకుండా ఉండిపోయింది. ఎందరో నిత్యం చూస్తూ వెళ్లిపోతున్నారు.. పక్కనే ఖరీదైన భవనాలూ కట్టుకుంటున్నరు.. కానీ, భగవంతుడిని మాత్రం ఎవరూ పట్టించుకోకపోవడం విడ్డూరం. ఓ రాజకీయ నాయకుడొస్తే మీటరు స్థలం కనిపించకుండా 'ఫ్లెక్సీ'లు కడుతరు.. ఊరవతల మామిడి తోటల్లో విందులు వినోదాలతో ఎంజాయ్ చేస్తరు.. జేబు గరముంటే 'పేకాటాడుతూ' ఇళ్లు గుల్లచేసుకుంటరు. అంతెందుకు ఏటా 'హన్మాన్ దీక్ష' తీసుకుని భక్తి భావనతో పరమ భక్తులనిపించుకుంటరు.! అదేంటో ఈ 'వీరాంజనేయుడు' మరీ అమాయకుడిలాగా ఉన్నట్టున్నడు.. తనను మొక్కిన వారిని ఆదుకుంటున్నాడే గానీ.. తనకోసం ఓ నీడనైనా కల్పించుకోలేక పోతున్నడు పాపం.. 'శ్రీ ఆంజనేయం'.!!

# కాసేపు.. కునుకు తీద్దాం రండి!

**అసలే 'నిద్రావస్థ'లో కరీంనగర్ మున్సిపాలిటీ అది.!**

**'కునుకు' తీయాలనిపించినోళ్లకు.. 'మందు'కొట్టినోళ్లకు.. ● 'మూడాఫ్'లో ఉన్నవారికీ 'ఉచిత స్లీపింగ్' గార్డెనైంది.!**







**నేటి సాక్షి, కరీంనగర్:** కరీంనగర్ మున్సిపాలిటీ ఆవరణ 'నిదురించేందుకు ఉచిత స్లీపింగ్' గార్డెన్ గా మారింది.! ఏపుగా పెరిగిన చెట్లు.. చల్లని నీడ.. పచ్చని గడ్డి.. అదిరించే వారు.. బెదిరించే వారులేరు.. ఉన్నా 'పట్టించుకోరు'.! ఇంకేం.! 'క్యారే ఫకీర్' అంటే 'బేఫికర్' అన్నట్టూ ఆ పచ్చని 'పచ్చిక' ఎందరికో ఆదమరిచి నిద్రించేందుకు ఓ 'రిలాక్స్' సెంటరైంది. అసలే మున్సిపాలిటీ 'నిద్రావస్థకు' బ్రాండ్ అంబాసిడర్.! పారిశుధ్య సిబ్బంది మొదలుకొని పైఅధికారుల వరకు 'తూతూ మంత్రం'గా పని చేస్తున్నవారేన్నది జనాలందరికి తెలిసిన ముచ్చటే.! ఈ క్రమంలో బస్టాండ్ కు దగ్గరలో ఉన్న మున్సిపాలిటీ ఆవరణలో ఉన్న 'అంబేడ్కర్' విగ్రహం గద్దెపై ఒకరు నిద్రిస్తే.. చెట్టుకింద కొందరు సేదదీరుతున్నారు. ఇంకొందరు.. మాసిన బట్టలతో.. చింపిరి జుట్టుతో 'నిర్లక్ష్యంగా' నిదురిస్తున్నరు.! ఇంకొందరైతే ఫుల్లుగా 'మందు'కొట్టి ఒళ్లు తెలియని బేహూష్ లో పడుకుండిపోతున్నరు.! అక్కడక్కడా కుటుంబ కలహాలతో మనసుబాగోక 'మూఢాఫ్'లో ఉన్నవారికీ ఆ 'చల్లని పచ్చిక' పానుపై ఒడిలో పడుకోబెట్టుకొని ఓదారుస్తోంది.! ఇలా ఆ 'పురపాలక పచ్చికబయలు' ఎందరికో 'కన్నతల్లి'గా మారింది.! బహుశా.. ఎన్నికలొచ్చి.. 'ప్రజాప్రతినిధుల' పాలనొచ్చేదాకా.. ఇలా 'ఉచిత స్లీపింగ్' గార్డెన్ గా విరాజిల్లక తప్పదేమో.. 'ష్.! సప్పుడుజేయకుండ్రి.. 'నిదుర'సెడిపోద్ది.. వాళ్లను ఇంకాసేపు 'పడుకోనీయుండ్రి'!





# శివాలయం కమిటీ ఏకగ్రీవం

**నేటి సాక్షి, తిమ్మాపూర్:** మండలంలోని మన్నెంపల్లి గ్రామంలోని పురాతన శివాలయం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు జేజేల సంపత్, బ్లాక్ అధ్యక్షులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్ గా మేడి అంజయ్య, డైరెక్టర్లుగా రావుల శ్రీనివాస్ గౌడ్, సానగొండ నర్సింహా స్వామి, మార్కొండ వెంకటేశ్వర్లు, దుర్గం మధునయ్య ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలం ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయి, ఉపాధ్యక్షులు నాంపల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి సానగొండ సంపత్, బీసీ సెల్ అధ్యక్షులు సుధగోని పరశురాములు గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి జాఫర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోదర చరణ్ కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు తాళ్లపల్లి కొమురయ్య, నాయకులు బుర్ర కనుకయ్య గౌడ్, మాజీ అధ్యక్షులు పార్నంది దుర్గయ్య, కొయ్యడ సమ్మయ్య గౌడ్, గుంటి అయోధ్య, గుంటి శ్రీనివాస్, రావుల కృష్ణ గౌడ్, తాళ్లపల్లి కిరణ్ గౌడ్, బూడిద శ్రీనివాస్, కొయ్యడ తిరుపతి గౌడ్, అశోద రాజమల్లు, నాయకులు పాల్గొన్నారు. మానకొండూర్ ఎంఎల్ఏ, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, బ్లాక్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, మండల అధ్యక్షులు బండారి రమేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్ధరాత్రి వాహనాలపై ఆర్టీఏ కొరడా

**బస్సులో ప్రయాణికుల జాబితా లేకపోవడంతో జరిమానా**



**నేటి సాక్షి, తిమ్మాపూర్:** ఇటీవల కర్నూల్‌లో జరిగిన ప్రైవేటు బస్సు ప్రమాదం నేపథ్యంలో ఆర్టీఏ అధికారులు తనిఖీలను విస్తృతం చేస్తున్నారు. నిబంధనలను పాటించని ప్రైవేటు వాహనాలపై రవాణా శాఖ అధికారులు కొరడా ఝులిపిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశం మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లా రవాణా శాఖ డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి ఆధ్వర్యంలో సోమవారం అర్ధరాత్రి కరీంనగర్ బైపాస్ తోపాటు రాజీవ్ రహదారిపై తనిఖీలను చేశారు. తమ తనిఖీల్లో డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, వాహన పత్రాలతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలను పరిశీలించగా, 2 ట్రాక్టర్లు, 2 గూడ్స్ వాహనాలకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో పాటు అధిక లోడు వాహనాలపై తనిఖీ చేసి జరిమానా విధించామన్నారు. అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రైవేట్ బస్సులో ప్రయాణికుల జాబితా ధ్రువీకరించకపోవడంతో జరిమానా విధించామని తెలిపారు. తమ తనిఖీలో 5 వాహనాలకు సుమారు రూ.70 వేల వరకు జరిమానా విధించామని అధికారులు స్పష్టం చేశారు. ఈ తనిఖీలో ఎంవీఐ రవికుమార్, ఏఎంవీ ఐ హరిత యాదవ్ తోపాటు సిబ్బంది ఉన్నారు.

# ఎంఐఎంను భారీ మెజార్టీతో గెలిపించాలి

**బీహార్‌ఎన్నికల ప్రచారంలో గులాం అహ్మద్**

**నేటి సాక్షి, కరీంనగర్:** ముస్లిం, మైనార్టీ వర్గాల సంక్షేమంలో తెలంగాణ మాదిరిగా బీహార్‌ను అగ్రభాగాన నిలిపేందుకు బారిస్టర్‌అసదుద్దీన్ ఒవైసీ ప్రత్యేక చొరవ తీసుకుంటారని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపునిచ్చారు. బీహార్‌ఎన్నికల నేపథ్యంలో బిహార్ లోని కిషన్ గంజ్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి శమ్స్ అగాజ్ తరపున సీమాంచల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కిషన్ గంజ్ పరిధిలోని మొతిహార పంచాయితీ తాలూకా, హలమాల పంచాయితీ, బైర్ బన్నా పంచాయితీల పరిధిలో జీహెచ్ఎంసీ కార్పొరేటర్లు ఫర్హాన్, డాక్టర్ ఖాసింతో కలిసి ఇంటింటికి వెళ్లి ఓటు అభ్యర్థించారు. ఎంఐఎం ఎమ్మెల్యేలను గెలిపిస్తే తెలంగాణలో అమలవుతున్న మైనార్టీ సంక్షేమ పథకాలను బీహార్లోనూ ప్రవేశపెట్టేలా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తారని చెప్పారు. సీమాంచల్ ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం వందలాది కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం, విద్యార్థుల కోసం గురుకులాల ఏర్పాటు, విదేశీ విద్య కోసం నిధి ఏర్పాటు, పేద మైనార్టీ యువతుల వివాహం కోసం షాదీముబారక్ పథకాలను ఏర్పాటు చేసేలా కృషి చేస్తామన్నారు.





# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






## రక్తదానం.. ప్రాణదానం

**460 మందితో మెగా రక్తదానం.. ఎస్పీ మహేష్ బి.గితే**

**నేటి సాక్షి, సిరిసిల్ల:** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎస్పీ మహేష్ బి. గితే అన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని కళ్యాణ లక్ష్మీ గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎస్పీ మహేష్ బి. గితే ప్రారంభించారు. అనంతరం స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారి జీవితాలను కాపాడడంలో రక్తదానం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాకుండా, సేవా కార్యక్రమాల్లోను ముందుంటారని తెలిపారు. రక్తదానంపై ఉన్న అపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. మనం చేసే రక్తదానం అత్యవసర సమయంలో, ప్రమాద సమయంలో, తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను సమాజం ఎప్పటికీ మరువదని, అందుకే ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తామని పేర్కొన్నారు. అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ మెగా శిబిరంలో స్వచ్ఛందంగా యువత, ప్రజలు, ఆటో డ్రైవర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది సుమారు 460 మంది పాల్గొనడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. రక్తదానం చేసిన వారందరికీ ఆయన ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు కృష్ణ, మొగిలి, శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మధుకర్, నటేష్, ఆర్ఐలు మధుకర్, రమేష్, యాదగిరి, ఎస్ఐలు, డాక్టర్ సంధ్యారాణి, కరీంనగర్, సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాలకు చెందినఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## 1న 'దళిత ఆత్మగౌరవ యాత్ర'

**నేటి సాక్షి, ఖైరతాబాద్:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జి బీఆర్ గవాయ్ పై జరిగిన దాడిని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు నవంబర్ 1న జరగబోయే 'దళిత ఆత్మగౌరవ యాత్ర'ను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ జూబ్లీహిల్స్ డివిజన్ అధ్యక్షులు బొప్పరం వేణు మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం ఫిల్మ్ నగర్ చౌరస్తాలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్జి బిఆర్ గవాయ్ పై దాడిని ఏకగ్రీవంగా ఖండించారు. నవంబర్ 1న నిర్వహించబోయే దళిత ఆత్మగౌరవ యాత్రను విజయవంతం చేయడానికి ఈ సమావేశం నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. దళిత సంఘాలు, నాయకులు ఐక్యంగా పాల్గొని ర్యాలీని ఘనంగా నిర్వహించాలని బొప్పరం వేణు మాదిగ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి రామకృష్ణ, లంగర్‌హౌస్ ఇన్‌ఛార్జి కండె రామ్, బంజారాహిల్స్ డివిజన్ అధ్యక్షులు అజయ్, ఖైరతాబాద్ ఇన్‌ఛార్జి బోలిగిద్దా కుమార్, ఖైరతాబాద్ అధ్యక్షులు అశోక్, జూబ్లీహిల్స్ కో-ఇన్‌ఛార్జి మహేందర్, కొమ్ము విజయ్ తదితరులు పాల్గొన్నారు.




# మానవతావాది ఈ న్యాయవాది



- 67 సార్లు రక్తదానం చేసిన బేతి
- అరుదైన 'ఓ' నెగెటివ్ రక్తదాత
- తాజాగా వృద్ధుడికి రక్తం ఇచ్చిన మహేందర్‌రెడ్డి
- రక్తదానం చేయండి.. ప్రాణదాతలుగా నిలవండని పిలుపు

నల్ల కోటు వేసుకొని, న్యాయాన్ని గెలిపించడమే కాదు.. ఎవరైనా ప్రాణాపాయ స్థితి ఉండి రక్తం కావాలని తెలిస్తే, క్షణం కూడా ఆగకుండా అక్కడి వెళ్లిపోతాడు. తనది అరుదైన 'ఓ' నెగెటివ్‌బ్లడ్‌కాగా, ఇప్పటి వరకు 67 సార్లు రక్తం దానం చేశాడు. 31 ఏండ్లుగా రక్తదానం చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఆయనే కరీంనగర్‌కు చెందిన ప్రముఖ న్యాయవాది, బీజేపీ సీనియర్‌నాయకుడు బేతి మహేందర్‌రెడ్డి.

*- నేటి సాక్షి, కరీంనగర్*




**31 ఏండ్లుగా రక్తదానం..**

కరీంనగర్‌కు చెందిన బీజేపీ నేత, న్యాయవాది, బేతి మహేందర్ రెడ్డి 31 ఏండ్లుగా రక్తదానం చేస్తున్నారు. ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని 31 ఏళ్లుగా రక్తదానం చేస్తూ ఎందరివో ప్రాణాలు కాపాడారు. ఆయన ఇప్పటి వరకు సార్లు రక్తదానంతో పాటు ప్లేట్ లెట్స్, ప్లాస్మా దానం చేశారు. తాజాగా, జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన గుర్రం ఆగయ్య(70ఏండ్లు) తీవ్రమైన గుండె నొప్పితో బాధపడుతూ కరీంనగర్ లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేరారు. ఆయనకు ఆపరేషన్‌అవసరమని, 'ఓ నెగెటివ్' బ్లడ్‌కావాలని డాక్టర్లు సూచించారు. ఈ విషయాన్ని ఓ నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా పేషెంట్ బంధువులు బేతి మహేందర్ రెడ్డికి ఫోన్ ద్వారా సంప్రదించారు. ఆయన క్షణం ఆలస్యం చేయకుండా దవాఖానకు చేరుకున్నారు. 'ఓ నెగటివ్' రక్తాన్ని దానం చేసి ఆగయ్య ప్రాణాలు కాపాడారు. ఆయనకు రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలు కాపాడవచ్చని, నేటి వరకు తాను 67 సార్లు ఓ నెగెటివ్ రక్తాన్ని దానం చేశానని చెప్పారు. రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతామని, అలాగే రక్తదానం చేయడం ద్వారా మనకు కొత్త రక్తం రావడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటామని, అందుకే ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాసులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

# ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రిసందర్శన



**నేటి సాక్షి, సిరిసిల్ల:** ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించాలని ఇన్ చార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఇన్ చార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది రోగులకు చిత్తశుద్ధితో వైద్య సేవలు అందించాలని, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆమె ఆదేశించారు.

**ఆసుపత్రి వార్డుల పరిశీలన**

కలెక్టర్ ముందుగా దవాఖానలోని మెటర్నిటీ, ఆప్తమాలజీ, ఎమర్జెన్సీ వార్డులు, అలాగే రక్త పరీక్షల ల్యాబ్‌ను పరిశీలించారు. చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. 'రోగులకు మెరుగైన, సంతృప్తికరమైన వైద్య సేవలు అందించడం వైద్యుల ప్రథమ కర్తవ్యంగా భావించాలి' అని ఇన్ చార్జి కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ నాణ్యమైన సేవలు అందేలా చూడాలని, ఏ విషయంలోనూ నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు.

**సదరం శిబిరం పరిశీలనపై ప్రత్యేక దృష్టి**

దవాఖాన గ్రౌండ్ ఫ్లోర్‌లో నిర్వహిస్తున్న ఆర్థో (ఎముకలు) విభాగానికి సంబంధించిన సదరం శిబిరాన్ని ఇంఛార్జి కలెక్టర్ ప్రత్యేకంగా పరిశీలించారు. సదరం రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, వివరాల నమోదు వంటి అంశాలపై అధికారులను ఆరా తీశారు. మొత్తం 50 మందికి ఆర్థో పరీక్షలు చేస్తున్నట్లు అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. శిబిరానికి వచ్చిన దివ్యాంగులతో మాట్లాడి, వారికి కల్పిస్తున్న సౌకర్యాల తీరును అడిగి తెలుసుకున్నారు. 'ఎప్పుడు స్లాట్ బుక్ చేసుకున్నారు? శిబిరానికి రావాలని మా సిబ్బంది ఫోన్ చేశారా లేదా?' అని ఆమె ఆరా తీశారు. శిబిరానికి వచ్చే వారి కోసం గదిలో మౌలిక వసతులు కల్పించాలని, ఫర్నిచర్ వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్, డీఆర్డీఓ శేషాద్రి, వైద్యులు సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీపీఎం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ కుటుంబానికి దేవుడు ధైర్యం ప్రసాదించాలి

**ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**సత్యనారాయణ మృతిపై సంతాపం**



**నేటి సాక్షి, హైదరాబాద్:** మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మృతిపట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ ప్రగాఢ సంతాపం తెలిపారు. సత్యనారాయణ మరణం హరీశ్‌రావు కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ విషాద సమయంలో హరీశ్‌రావు కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు.

# నేటి నుంచి భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్

## ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అభిషేక్, హెడ్

భారత్ - ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది. కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. యువ సంచలనం అభిషేక్ శర్మ, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అద్భుత ప్రదర్శన చేశారు. మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా ఉంటుంది.ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు భారత్ - ఆస్ట్రేలియా జట్లు సిద్ధమయ్యాయి. వన్డే సిరీస్‌తో ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌తో పాటు భారత అభిమానులకు కూడా ఓ మంచి బ్రేక్‌ఫాస్ట్ అందించిన ఆసీస్ - ఇండియా జట్లు.. టీ20లతో ఫుల్ మీల్స్ అందించేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ నవంబర్ 8తో ముగియనుంది. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

అక్టోబర్ 29న భారత్ - ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇక రెండో మ్యాచ్ అక్టోబర్ 31న మెల్‌బోర్న్ వేదికగా సాగనుంది. మూడో మ్యాచ్‌లో హెూబర్ట్‌లోని బిలీవర్ ఒవల్ మైదానం వేదికగా నవంబర్ 2న, నాలుగో మ్యాచ్ గోల్డ్ కోస్ట్‌లోని బెల్ పిప్పెన్ ఒవెల్ వేదికగా నవంబర్ 6న.. ఇక చివరి మ్యాచ్ బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా నవంబర్ 8న జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు ప్రారంభం అవుతాయి. మ్యాచ్ లైవ్‌లను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ వేదికగా వీక్షించొచ్చు. ఆస్ట్రేలియా, భారత జట్లలోని ఓపెనర్ల వీరంగం కోసం ఇరు జట్ల అభిమానులు ఎదురుచూస్తున్నారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవల సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. ఆసియా కప్‌లోనూ తన బ్యాటింగ్‌తో టీమిండియాను ఒంటిచేత్తో గెలిపించాడు. మరి ఆసీస్ పిచ్‌లపై ఎలాంటి ప్రభావం చూపుతాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండియా అంటేనే విరుచుకుపడే హెడ్, ఈ సిరీస్‌లో ఏ రేంజ్‌లో ఆడతాడో చూడాలి. ట్రావిస్ హెడ్ - అభిషేక్ శర్మ ఇద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఓపెనింగ్ పార్టనర్‌షిప్‌తో ఐపీఎల్‌లో రికార్డులు బద్దలుకొట్టారు. వీళ్లిద్దరితో పాటు టీమిండియా నుంచి తిలక్ శర్మ, ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్‌లు కూడా ప్రత్యేకం కానున్నాయి.



### టీమిండియా స్క్వాడ్

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దుబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

### ఆస్ట్రేలియా స్క్వాడ్

మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, మాహ్లీ బియర్డ్‌మన్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షిస్, నాథన్ ఎలిస్, జోష్ హేజెల్‌వుడ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కూహ్నెమన్, మిచెల్ ఒవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టాయినీస్, ఆడమ్ జాంపా.

## ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

### టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది.ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు. ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్షణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్థివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు.అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది. ప్లీహం గాయం నుంచి పూర్తి కోలుకునేందుకు అయ్యర్‌కు కనీసం 3 నెలల సమయం పట్టనుంది. ఈ లెక్కన అతను ఐపీఎల్ 2026 సీజన్‌తోనే మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చిలో ఐపీఎల్ జరగనున్న సంగతి తెలిసిందే.

## టీ20లో ఆసక్తికర ఘటన



బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హెూప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫెర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటివ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహెూప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హెుస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకీబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హెూల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హెూస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫెర్డ్ తలో వికెట్ తీసారు.



## దుమ్మురేపిన స్మృతి మంధాన!

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్-10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ క్రౌత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

## టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు



టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి పార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రిటకెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 T20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.

# నేటి సాక్షి

TGTEL/25/A1737 | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..








# మీకేమి అనిపిస్తుందో అదే నిజం..

## ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

## ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.

# ఉగాదికి అడవిశేష్ డెకాయిట్


అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమ-ర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# శ్రీలీలలో మార్పు.. ఇష్టం లేకపోయినా సరే అలా..!

స్టార్ హీరోయిన్ శ్రీలీల నెక్ట్స్ మాస్ జాతరతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ధమాకా తర్వాత రవితేజ తో కలిసి శ్రీలీల చేసిన సినిమా ఇది. అందుకే ఈ సినిమా మీద చాలా హైప్ ఉంది. ఐతే మాస్ జాతరలో తనది ఒక ప్రత్యేకమైన పాత్ర అంటుంది అమ్మడు. మాస్ పాత్రలు చేయాలని ఉంటుంది కానీ తనకు అలాంటి రోల్స్ రావట్లేదని చెబుతుంది శ్రీలీల. ఇక ఈమధ్య తన లుక్ లో మార్పుల వెనక సీక్రెట్ బయట పెట్టింది శ్రీలీల. వరుస స్టార్ సినిమాలతో బిజీ అయిన శ్రీలీల సరైన డైట్ పాటించక కాస్త బొద్దుగా మారింది. అంతేకాదు ఆమెకు అమ్మమ్మ వాళ్లు చేసే అరిసెలు అంటే చాలా ఇష్టమట. ఒంగోలు నుంచి అరిసెలు వస్తే మొత్తం ప్యాకెట్ తినేదాకా లేచేది కాదట శ్రీలీల. ఐతే ఇప్పుడు అలా తినడం మానేసి తన లుక్ మీద చాలా ఫోకస్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది శ్రీలీల. అందుకే ఈమధ్య అమ్మడు పూర్తిగా స్లిమ్ లుక్ అయ్యింది. ఫుడ్ విషయంలో కండీషన్స్ అప్లై చేసుకుంటున్నా.. ఒక డాక్టర్ గా ఎలాంటి ఫుడ్ తీసుకుంటే బెటర్ అని తెలుసు కాబట్టి అలాంటి ఫుడ్ తోనే మెయింటైన్ చేస్తున్నా అంటుంది శ్రీలీల.

తనను చూడటానికి థియేటర్ కి వచ్చే ఆడియన్స్ కి బాగా కనిపించాలి కదా అంటూ తనలో ఈ మార్పు వెనక రీజన్ చెప్పింది శ్రీలీల. రవితేజ మాస్ జాతరలో శ్రీలీల నిజంగానే ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉంది. తెలుగులోనే కాదు బాలీవుడ్ లో శ్రీలీల తెరంగేట్రం చేసింది. కార్తీక్ ఆర్యన్ తో ఆమె చేస్తున్న సినిమా ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. తెలుగులో టాప్ స్టార్స్ తో నటిస్తున్న శ్రీలీల తనకు పోటీగా వస్తున్న భామలకు టఫ్ ఫైట్ ఇచ్చేందుకు ఇక మీదట గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత ఉన్న రోల్స్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యింది. ఐతే శ్రీలీల అనగానే ఆడియన్స్ అందరికీ ఆమె డాన్స్ మాత్రమే గుర్తొచ్చేలా చేసిన ఈ అమ్మడు లేటెస్ట్ స్లిం లుక్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది. సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన హీరోయిన్స్ చాలా తక్కువ ఉన్నారు. ఐతే శ్రీలీల మాత్రం తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఉండేలా చూస్తుంది. కార్తీక్ ఆర్యన్ తో తొలి సినిమా సైన్ చేసిన అమ్మడు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. శ్రీలీల అటు తమిళ్ లో కూడా పరాశక్తి సినిమాలో ఛాన్స్ అందుకుంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాలో రవి మోహన్, అథర్వ మురళి కూడా నటించారు.

# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్





సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సు-ధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నానిగా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్ గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్ బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.




# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.




Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
29 అక్టోబర్ 2025


# లింగంపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి..

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో మంగళవారం రోజు వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా చెలుకల తిరుపతి మాట్లాడుతూ ముందస్తుగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం సంతోషంగా ఉందని సహకరించిన వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశామన్నారు. లింగంపేట ఐకెపి కొనుగోలు కేంద్రం మహిళలచే నిర్వహించ బడుతున్నందున రైతులందరూ మహిళలకు సహకరించాలని అలాగే సెంటర్ నిర్వాహకురాలైన మహిళలు అధికారులకు సహకరించి ఇలా పరస్పరం ఒకరికొకరు సమన్వయ పరచుకుంటూ రైతులకు నష్టం వాటిల్లకుండా, ఇబ్బందులు జరగకుండా, తూకంలో మోసాలకు తావులేకుండా చూడాలన్నారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా కల్లాల వద్దకు కాంటాలు తీసుకొచ్చాం అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని మరోసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, అధికారులు, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.



# విత్తనాల కంపెనీ కాలుష్యంతో రైతు మృతి

- చిత్తనూరు విత్తనాల కంపెనీ రద్దు చేసే వరకు పోరాడుతాం.....
- తెనాలి కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బండారి లక్ష్మయ్య.....

**నేటి సాక్షి, నారాయణపేట,అక్టోబర్ 28 :** నారాయణపేట జిల్లా మరికల్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో తేది:27-10-2025న పట్టి నర్సింలు 52 సం.లు తీవ్ర అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స పొందుతూ అకాలంలో మరణించారని మంగళవారం చిత్తనురు విత్తనాల కంపెనీ పోరాట కమిటీ సభ్యులు బండారి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులు పట్టి వెంకటమ్మ,పట్టి నాగప్పలు కూడ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ప్రస్తుతం ఆయన భార్య అంజమ్మ 45 సం.లు,ఇద్దరు కొడుకులు నవీన్ 19 సం.లు,కురుమూర్తి 17 సం.లు, ఒక చెల్లెలు యశోధ 45 సం.లు(ఎక్లాస్పూర్ గ్రామంలో దాసు భార్య) ఉన్నారు. ఆ కుటుంబానికి రెండెకరాల మాగాణి భూమే జీవనాధారం.నర్సింలు నాయన చాలా సంవత్సరాలు పైకులాల దగ్గర జీతం చేశాడు.అమ్మ కూలీ పనులు చేసింది.అంతేగాక తమ ఇంటి పక్కనే ఉన్న ఆంజనేయస్వామి దేవాలయంను ఊడ్వడం తూడ్వడం కూడ చేసేవారు.బహుశా దైవ సేవలో కొనసాగితే తమ కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో బ్రతుకుతుందనే విశ్వాసంతో వారు బ్రతికారు.తమ తల్లిదండ్రుల దైవ సేవా వారసత్వాన్ని నర్సింలు కూడ కొనసాగించాడు.ఆయన తల్లిదండ్రుల నుండి దైవ సేవయేకాదు పేదరికం,అనారోగ్యాలను కూడ వారసత్వంగా పొందాడు. 2022 సం.లో చిత్తనూరు, ఎక్లాస్పూర్, జిన్నారం మూడు గ్రామాల మధ్యలో ఇథనాల్ కంపెనీ పెట్టారు.ఆ కంపెనీ ప్రజలకు మేలు చేసేది కాదని కీడు చేస్తుందని తెలుసుకున్న బాధిత ప్రజలు ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని పోరాటం మొదలు పెట్టారు.ఆ పోరాటంలో పట్టి నర్సింలు క్రియాశీలకంగా పాల్గొన్నాడు. కంపెనీ వెదజల్లుతున్న కాలుష్యాన్ని నిలుపుదల చేయాలని 2023 అక్టోబర్ 22న కంపెనీ ఎదురుగా ఎక్లాస్పూర్ గేటు దగ్గర మూడు గ్రామాల ప్రజలు ఆందోళనకు పూనుకున్నారు. ఇథనాల్ కంపెనీ మా ప్రాంతంలో వద్దే వద్దు, దానిని ఎట్టి పరిస్థితులలో రద్దు చేయాలని జరిగిన పోరాటంలో పట్టి నర్సింలు నీతి, నిజాయితీ, అంకిత భావంలతో పాల్గొన్నాడు.రెండు సంవత్సరాలు నిరంతరాయంగా జరిగిన ఇథనాల్ వ్యతిరేక పోరాటంలో వేలాది మంది ప్రజలు పాల్గొని తమ ఐక్యతను బలంగా చాటారు.దానితో భయాందోళనకు గురైన వివిధ గ్రామాల పెత్తందారులు,పాలక పక్ష, ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు అందరూ కలిసి సంఘటిత ఇథనాల్ వ్యతిరేక ప్రజాపోరాటాన్ని అణచివేయాలని మూకుమ్మడిగా కుట్ర పన్నారు.ఆ కుట్రలో భాగంగా 2023 అక్టోబర్ 22న చేపట్టిన ప్రజాందోళనపై పోలీసులు లాఠీఛార్జ్ కు పాల్పడ్డారు. అంతేకాకుండా బాధిత గ్రామాలపైబడిన వందల మంది మగ పోలీసులు, మహిళలు అనే విచక్షణ లేకుండా అందరిపై దాడులు చేశారు.ఆ దాడిలో పట్టి నర్సింలు విపరీతంగా గాయపడ్డాడు.పోలీసులు పోరాటకారుల ఇండ్లను చూపించమని కిందపడేసి లాఠీలతో విపరీతంగా కొట్టినా, కడుపులో తొక్కినా ఏమాత్రం జంకలేదు బెంకలేదు. ఎవరి ఇళ్లను చూయించకుండా పోలీసులకు సహాయ నిరాకరణ చేసినందుకు దానిని సహించలేని పోలీసులు వివిధ స్టేషన్ లలో అక్రమంగా నిర్బంధించి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. అక్రమ కేసులు బనాయించి మహబూబ్ నగర్ జైల్లో 15 రోజులు ఉంచారు. ఇప్పటికీ ఆ కేసులో మహబూబ్ నగర్ జిల్లా సెషన్ కోర్టుకు సహచర పోరాటకారులతోపాటు ఆయన తిరుగుతూనే ఉన్నాడు. ఇథనాల్ రద్దు పోరాటం, పోరాట కమిటీ ప్రతినిధులు అంటే పట్టి నర్సింలుకు అమితమైన ప్రేమాభిమానాలు, గౌరవం ఉండేవి .దీర్ఘ కాలంగా ఊపిరి తిత్తుల వ్యాధితో బాధ పడుతున్న నర్సింలుకు ఇథనాల్ కంపెనీ నుండి వెలువడుతున్న విపరీతమైన దుర్వాసన కూడ తోడు కావడంతో ఆయన ఆరోగ్యం బాగు పడకపోగా మరింత దిగజారింది.పేదరికంలో ఉన్న కుటుంబంలో ఎదుగుతున్న పిల్లలకు పెద్దదిక్కుగా ఉండాల్సిన ఇలాంటి సమయంలో నర్సింలు ఆకస్మికంగా అనారోగ్యంతో మరణించడం చాలా బాధాకరం. విషాదకరం .నర్సింలు యొక్క అకాల మరణం ఆయన కుటుంబానికే కాదు సమాజానికి,ఇథనాల్ కంపెనీ రద్దు పోరాటానికి తీరని లోటు.ఆయనలో ఉన్న నీతి, నిజాయితీ,ప్రజల పట్ల ప్రేమ, పోరాటాల పట్ల అంకితభావం, గౌరవం ,త్యాగ బుద్ధి లాంటి ఉన్నతమైన విలువలను ఎత్తిపట్టడమే కాదు మనమంతా వాటిని అలవర్చుకోవలసిన అవసరం ఉంది.ఈ బాధాకర సమయంలో నర్సింలుకు నివాళులు అర్పిస్తూ,ఆయన కుటుంబానికి మా సహానుభూతి,ప్రగాఢ సంతాపాలను తెలియజేస్తున్నాము.





# రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అక్రమ కబ్జా!

- యాజమాన్య హక్కులు లేకుండానే ఆక్రమణ
- జగిత్యాలలో మాజీ మంత్రి జీవన్‌రెడ్డి ఆవేదన

**నేటి సాక్షి - జగిత్యాల( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల పట్టణంలోని సర్వే నంబర్ 138లో ఉన్న 20 గుంటల ప్రభుత్వ భూమిని యాజమాన్య హక్కులు లేకుండానే ఆక్రమించి, 100 కోట్ల రూపాయల విలువైన ఆస్తిని అక్రమంగా అనుభవిస్తున్నారని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి తీవ్రంగా విమర్శించారు.మంగళవారం ఇందిరాభవన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..1952లో ప్రజా అవసరాల కోసం పెట్రోల్, డీజిల్, కిరోసిన్ పంపు ఏర్పాటు చేయమని మున్సిపాలిటీ 20 గుంటలు కేటాయించిందన్నారు. అందులో కేవలం 4 గుంటల్లోనే పంపు ఉంది. మిగిలిన 16 గుంటలు యాజమాన్య హక్కులు లేకుండానే ఆక్రమించారని ఆరోపించారు. మున్సిపల్ నోటీసులు జారీ చేసినా, ఆక్రమణదారులు కోర్టులో ఇంజంక్షన్ కోసం మాత్రమే వెళ్లారు..కానీ యాజమాన్య హక్కుల నిర్ధారణ కోసం ఏనాడు వెళ్లలేదని, ఆయన వివరించారు. 1958లో రూపొందించిన 'కీ బలా' పత్రం అనుమానాస్పదమని, 1952 కేటాయింపుగా చూపించడం స్పష్టమైన అవకతవక అని జీవన్‌రెడ్డి అన్నారు.

## హైకోర్టు వ్యాఖ్యలు స్పష్టమే 'కీ బలా' అనుమానాస్పదం

హైకోర్టు ఇప్పటికే తీర్పులో 'కీ బలా అనుమానంగా ఉంద'ని యాజమాన్య హక్కులు లేవు అని స్పష్టం చేసిందని జీవన్‌రెడ్డి గుర్తుచేశారు.'దారం వీరమల్లయ్య' వారసులు ఎప్పటికీ యాజమాన్య హక్కులు నిర్ధారించుకోలేదు. కేవలం కబ్జాలో ఉన్నట్లు మాత్రమే పేర్కొన్నారు. పహానీల్లో ఎక్కడా పేరు లేదు. పట్టాదార్ కాలమ్‌లో పేరు లేని పత్రాలు సమర్పించారని పేర్కొన్నారు.అయినా ఇప్పటి వరకు వారు కోర్టును ఆశ్రయించకపోవడం వెనుక ఉద్దేశం స్పష్టంగా ఉందని జీవన్‌రెడ్డి విమర్శించారు.2004 లోనే మున్సిపల్ సబ్ కమిటీ ఈ ఆస్తి ప్రభుత్వానికి చెందిందని తేల్చినా, 16 గుంటల స్వాధీనం ఇప్పటి వరకు జరగకపోవడం స్థానిక అధికారుల నిర్లక్ష్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



## ప్రభుత్వ ఆస్తులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత

'మున్సిపాలిటీ ఇప్పుడు కోర్టుకు వెళ్లాల్సిన అవసరం ఉంద'ని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణ పనుల్లో పెట్రోల్ బంక్ జనరేటర్ గది ప్రధాన ఆటంకమైందని, ఆ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలనే మున్సిపల్ తీర్మానం 140 ఇప్పటికీ అమలులో ఉందని చెప్పారు. 'పెట్రోల్, డీజిల్, కిరోసిన్ కోసం ఇచ్చిన భూమిని ఇతర అవసరాలకు వినియోగించడం చట్టపరంగా తప్పు. నిజంగా హక్కులు ఉంటే ఇప్పటికీ కోర్టును ఆశ్రయించి ఉండేవారు. ఇప్పుడు మాత్రం అక్రమ కబ్జాతో సుమారు 100 కోట్ల ఆస్తిని అనుభవిస్తున్నార'ని జీవన్‌రెడ్డి మండిపడ్డారు.ప్రభుత్వ ఆస్తులను రక్షించడం ప్రతి పౌరుడి, ప్రతి ప్రజా ప్రతినిధి బాధ్యత అని ఆయన హితవు పలికారు.'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ, మున్సిపల్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, కమిషనర్‌లకు లేఖలు రాస్తాం. ఈ భూమిని స్వాధీనం చేసుకుని ప్రజా ప్రయోజనాల కోసం వినియోగించాలనే మా డిమాండ్'అని ఆయన స్పష్టం చేశారు.జీవన్‌రెడ్డి చివరగా మాట్లాడుతూ 'రాజ్యాంగంలో నాలుగో స్తంభంగా పేర్కొన్న పాత్రికేయులు కూడా ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ముందుకు రావాల'ని పిలుపునిచ్చారు.

# నల్లబెల్లి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శుభనివాస్



**నేటి సాక్షి, నల్లబెల్లి ప్రతినిధి అక్టోబర్ 28 :** నల్లబెల్లి ఎంపీడీవోగా శుభనివాస్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌చార్జి ఎంపీడీవోగా పనిచేసిన పసరగొండ రవి ఇక్కడే ఎంపీవోగా కొనసాగనున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రూప్స్ లలో ఎంపికైన శుభనివాస్ కు సంబంధిత శాఖ ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్బంగా నూతన ఎంపీడీవో శుభనివాస్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించాలని సూచించారు. ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలన్నారు. మండల స్థాయి అధికారులు అందరం కలిసి సమన్వయంతో పని చేసి జిల్లాలో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుదామని తెలియజేశారు.

# హరీష్ రావును పరామర్శించిన జువ్వాడి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తండ్రి సత్యనారాయణ రావు మంగళవారం మృతి చెందగా వారి పార్థివదేహానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, మాజీమంత్రి కేటీఆర్ లతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

# లోతట్టు ప్రాంతాల 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

## బాపట్ల డిఎస్పి జి రామాంజనేయులు

### పంపిణీ చేసిన బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, మొహిద్దిన్ బేగ్



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** కర్లపాలెం మండలం తుమ్మలపల్లి పునరావస కేంద్రాల్లో ఉన్న వారికి సహాయం చేయుట అభినందనీయమని బాపట్ల డి.ఎస్.పి జి రామాంజనేయులు అన్నారు. మంగళవారం ఎండి .మొహిద్దిన్ బేగ్ సహకారంతో కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సమక్షంలో మండల పరిధిలో ఉన్న లోతట్టు ప్రాంతమైన తుమ్మలపల్లి లో 50 కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొహిద్దిన్ బేగ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటము మానవతా ధర్మమని అన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల సీఐ హరికృష్ణ, కర్లపాల్ ఎస్ఐ రవీంద్ర, కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు, మందపాటి పరమానంద కుమార్, కర్లపాలెం గ్రామ ఉపసర్పంచ్ పటాన్, అజీమ్ ఖాన్, సర్పంచి దెబ్బకూటి ఏడుకొండలు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువకులకు బహుమతుల పంపిణీ




**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 28 :** నెహ్రూ యూవ కేంద్రం ఆధ్వరం లో మంగళవారం పేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి ఎంపీడీఓ షేక్ అఫ్జల్, ఆర్డినేటర్ కొండయ్య , ఎంపీవో కాలేజీ ప్రిన్సిపాల్ పిఈ టి బాలరాజ్ కాలేజీ స్టాఫ్ పాల్గొన్నారు

నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# బండి సంజయ్ ని కలిసిన గన్నేరువరం మండల ముదిరాజు సంఘం



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర ఓం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ గారి గన్నేరువరం మండల ముదిరాజ్ సంఘం బోయిని మల్లయ్య గారి ఆధ్వర్యంలో కలిసి మండల ముదిరాజ్ సంగం నాయకులు మాట్లాడుతూ గన్నేరువరం మండల కేంద్రం లో కమిటీ హాల్ భవనం మరియు ముదిరాజ్ సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించవలసిందిగా కోరటం జరిగింది అందుకు వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా సహాయ సహాయ సహకారాలు అందిస్తా అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు గుడెల్లి మల్లేశం బోయిని పోశయ్య బోయిని బాలయ్య గువ్వ శ్రీనివాస్ గట్టు నాగయ్య దానవేణి ప్రశాంత్ గరిగే రాయమల్లు రాగుల చంద్రం కూన ఎల్లయ్య గుడెల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

# ఉద్యాన పంట సాగుతో లాభాలు పొందవచ్చు..

**ఉద్యాన, పట్టుపరిశ్రమ అధికారి ఎం.వీ మధుసూదన్.**

**పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి అపర్ణ..**



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 28 :**కూసుమంచి మండల కేంద్రం , గట్టుసింగారం గ్రామాలలో ఉద్యాన పంటలు అరటి, డ్రాగన్ ఫ్రూట్ అయిల్ పామ్ సాగును జిల్లా ఉద్యాన , పట్టుపరిశ్రమ అధికారి ఎం వీ.మధుసూదన్ సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేస్తున్న ఉద్యాన పంటల సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.. అలాగే సాగులో మరిన్ని మెలుకువలను వివరించి, ఉద్యాన పంటల ద్వారా అధిక లాభాలను పొందవచ్చని సూచించారు .. రైతులకు ఉద్యాన పంటల పట్ల గల ఆసక్తి, సాగు విధానంపై హర్షం వ్యక్తపరిచారు . ఈ కార్యక్రమంలో పాలేరు ఉద్యాన అధికారిని పి. అపర్ణ , రైతులు గడ్డి సత్యనారాయణ రెడ్డి, చినుమోలు శ్రీనివాసరావు తదితరులు

# 'మొంథా' తుఫాన్ పై క్షేత్ర స్థాయిలో ప్రజలు అప్రమత్తం

**చేస్తున్న చీరాల మద్దులూరి మాలకొండయ్య**



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (చీరాల) :** మొంథా తుఫాన్ కారణంగా వరదకు గురయ్యే సెంటెన్స్ స్కూల్ , చేనేతపురి కాలనీ, తోటవారిపాలెం చంద్రమౌళి కాలనీ, దేశాయిపేట పంచాయితీ నవజ్యోతి కాలనీ నందు, ప్రజలకోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సధుపాయాలు తెలుసుకున్నారు, వారికి స్వయంగా భోజనం వడ్డించి అందరితో కలిసి భోజనం చేశారు. మరియు మెడికల్ ఎక్యూప్మెంట్ ని పరిశీలించారు.. తర్వాత చీరాల మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. లోటత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని చెప్పారు . ఈ కార్యక్రమంలో NDA కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు..

# పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన

- **ప్రజలకు అవగాహన కల్పించేందుకు ముందుకొచ్చిన ఎన్.సి.సి. అధికారులు.**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** నగరంలో పారిశుధ్యం మరింత మెరుగ్గా చేపట్టెందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్.సి.సి. అధికారులు ముందుకొచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎన్.సి.సి. అధికారులు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ను కలిశారు. సామాజిక సేవ, సమాజ అభివృద్ధికి ఎన్.సి.సి. అందిస్తున్న సేవలను వివరించారు. తమ క్యాడేట్ల ద్వారా పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, విపత్తుల నిర్వహణపై శిక్షణ ఇస్తున్నామని తెలుప్పారు. సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరంలో ప్రజలకు పారిశుధ్యం, ఇంటింటి నుండి తడి, పొడి చెత్త సేకరణ అందువలన కలిగే ప్రయోజనాలు తదితర వాటిపై నగరంలోని ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఏవైనా విపత్తులు సంభవించినా తమ ఎన్.సి.సి. క్యాడేట్లు సాయం ఆందిస్తారని తెలిపారు. ఎన్.సి.సి. తిరుపతి శాఖ నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలను కమిషనర్ ప్రశంసించారు. నగరంలో పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో పాటు ఎన్.సి.సి. తిరుపతి శాఖ అధికారులు ఉన్నారు.

# పునరావాస కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్



- **పునరావాస కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), కమిషనర్ ఎన్.మౌర్య.**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఇబ్బంది పడే ప్రజల సౌకర్యార్థం నగరంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను జాయింట్ కలెక్టర్ (ఇంచార్జి), కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం అధికారులతో కలసి పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.వర్ష ప్రభావిత ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉన్న ప్రజలు అప్రమత్తం గా ఉండాలని, ఏదైనా ఇబ్బంది వస్తే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని తెలిపారు పునరావాస కేంద్రాల్లో త్రాగునీరు, ఆహారం, విద్యుత్, వసతీ సౌకర్యాలు ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ అధికారులు సేతు మాదవ్, రవి, ఆర్.ఐ లు, తదితరులు ఉన్నారు.హెల్ప్ లైన్ నంబర్లు.. 0877-2256766, 9000822909..మొంతా తుఫాన్ వలన ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలు. 1. పార్వతి పురం, ప్రగతి నగర్ - పార్వతీపురం మునిసిపల్ స్కూల్. 2. కె. బి. ఆర్.నగర్ - తుడా క్వార్టర్స్ ప్రభుత్వ పాఠశాల. 3. నవోదయ కాలనీ - కొత్తపల్లి ప్రైమరీ స్కూల్. 4. ఆటోనగర్, గొల్లవాణిగుంట, పూలవాణిగుంట, కోరమేనుగుంట - రాజీవగాంధీ స్కూల్, కోరమేనుగుంట స్కూల్, ఆర్.ఎస్.ఇంగ్లీష్ మీడియం స్కూల్, రేణిగుంట రోడ్డు సచివాలయం. 5. స్కావేంజెర్స్ కాలనీ, అబ్బన్న కాలనీ - మునిసిపల్ స్కూల్, ప్రియదర్శిని ఇంగ్లీష్ మీడియం స్కూల్, మధురనగర్ 33వ సచివాలయం. 6. ఎర్రమిట్ట, సంజయ్ గాంధీ కాలనీ, శ్రీరామ్ నగర్ - మునిసిపల్ స్కూల్, జిల్లా పరిషత్ స్కూల్ సత్యనారాయణ పురం. 7. తెల్లగుంట - డి-అడిక్షన్ సెంటర్. 8. ఎర్రమిట్ట శివజ్యోతినగర్ - రత్నం స్కూల్, సత్యనారాయణపురం. 9. సంజీవయ్య నగర్ - సింగాలగుంట మునిసిపల్ స్కూల్. 10. ఉప్పంగి హరిజనవాడ, శ్రీనివాసపురం, రేణిగుంట రోడ్డు - ఉప్పంగి హరిజనవాడ మునిసిపల్ స్కూల్. 11. యశోదనగర్ - లిటిల్ ఏంజెల్స్ హై స్కూల్.

# భారీ వర్షం తో పూరి గుడిసె కోల్పోయిన వారిని ఆదుకుంటాం

- **భారీ వర్షం తో పూరి గుడిసె కోల్పోయిన వారిని అన్ని విధాల ఆదుకుంటాం. ప్రభుత్వ ఎమ్మెల్యే డాక్టర్ థామస్**
- **పూరిగుడిసి కోల్పోయిన విజయమ్మ కు 50 వేల రూపాయల చెక్కును అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్**



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) ఎస్ఆర్ పురం :** ముంథా తుఫాన్ భారీ వర్షంలో పూరిగుడిశా కోల్పోయిన వారందరినీ అన్ని విధాల ఆదుకుంటామని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు మంగళవారం గంగాధర్ నెల్లూరు మండలం మొక్కల్తూరు గ్రామానికి చెందిన రాజేశ్వరి ఆమె పూరిగుడిశా వర్షానికి పడిపోయింది.. ఆమెకు 50 వేల రూపాయల చెక్కును అందించారు అలాగే ఎస్ఆర్ పురం మండలం పెద్ద తయ్యూరు గ్రామానికి చెందిన విజయ వర్షానికి పూరిగుడిశా పడిపోయింది ఆమెకు 50 వేల రూపాయలు చెక్కును ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అందించారు అలాగే శ్రీ నిధి ద్వారా 75 వేల రూపాయలు ఇవ్వాలని ఏపిఎం సంఘమిత్రకు ఎమ్మెల్యే తెలియజేశారు అలాగే ప్రభుత్వం ద్వారా విజయ కుటుంబానికి 90 వేల రూపాయలు త్వరలో అందిస్తాం అలాగే ఎన్టీఆర్ గృహకల్పన కింద ఇల్లూరు మంజూరు చేస్తాం విజయకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ డాక్టర్ థామస్ తెలిపారు... అనంతర పెద్ద ఉయ్యూరు దళితవాడలో త్రాగునీరు బోరు వద్ద నీరు కలుషితం అవుతుందని గ్రామస్తులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే త్రాగునీరు కలుషితం లేకుండా ఓవర్ హెడ్ ట్యాంకు ద్వారా నీరు గ్రామానికి అందించాలని ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శిని కే తెలియజేశారు మూడు వారాల్లో ఈ త్రాగునీటి సమస్య పరిష్కరించకపోతే చర్యలు తీసుకుంటామని అధికారులకు తెలిపారు అనంతరం జిఎంఆర్ పురం వాగును పరిశీలించారు భారీ వర్షానికి జిఎంఆర్ పురం వాగు దుస్థితికి చేరడంతో ఈ భారీ వర్షాల వల్ల వాగు పొంగి పొరడంతో రాకపోకలు అంతరాయం ఏర్పడింది అని గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో వెంటనే బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తాను ప్రత్యామ్నాయంగా తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేయాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ యుగంధర్,... మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, జిల్లా మహిళా అధ్యక్షురాలు అరుణ, మాజీ మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ,జిల్లా కార్యదర్శి రాజశేఖర్ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ నాగరాజు,, కార్వేటినగరం సింగల్ విండో ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, సాఫ్ట్వేర్ బాలు,పైనేని మురళి,పెనుమూరు మండల పార్టీ అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, గంగాధర్ నెల్లూరు మండల అధ్యక్షులు స్వామి దాస్ బాలాజీ నాయుడు రమేష్ నాయుడు,, శేఖర్ రాజు, తాసిల్దార్ లోకనాథ్ పిళ్ళై ఎంపీడీవో వనజ, విద్యుత్ శాఖ ఏఈ విజయ శేఖర్, హేమాద్రి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిఎంఆర్ఎఫ్ చెక్కలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

- **చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి, పాకాల, రామచంద్రాపురం, చంద్రగిరి, యర్రావారిపాలెం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 9లక్షల 38 వేల 756 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం.**




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) తిరుపతి :** తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెంమండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 9లక్షల 38 వేల 756 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే .తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పంపిణీ చేసారు కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొంథా' తుఫాను ప్రభావం ఎదుర్కొనేందుకు చర్యలు ముమ్మరం



**నేటి సాక్షి, బాపట్ల జిల్లా ప్రతినిధి :**ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తున్న 'మొంథా' తుఫాను నేపథ్యంలో బాపట్ల జిల్లాలోని పలు నియోజకవర్గాలలో మండలాలలో క్షేత్రస్థాయిలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా పర్యటించి తుఫాను కు ఎదురుకేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

**క్షేత్రస్థాయి పర్యటనలు:** చెరువులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను స్వయంగా పరిశీలించి, నీటి నిల్వ సామర్థ్యం వంటి వివరాలను తెలుసుకుంటున్నారు. అధికారులతో సమీక్షలు: జిల్లా మరియు మండల స్థాయి అధికారులతో నిరంతరం టెలీకాన్ఫరెన్స్‌లు, సమావేశాలు నిర్వహిస్తూ, సహాయక చర్యలపై దిశానిర్దేశం చేస్తున్నారు. ముందస్తు జాగ్రత్తలు: ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలోని ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. కంట్రోల్ రూమ్‌లు:తుఫాను పరిస్థితిని పర్యవేక్షించడానికి మరియు సహాయక చర్యలను సమన్వయం చేయడానికి కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా తాజా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు.

### అప్రమత్తత:

విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ ఇబ్బందులు, రోడ్లపై నీరు నిల్వ వంటి సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం, అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి, ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా వెంటనే స్పందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

# పత్తి అమ్మకాలు.. స్లాట్ బుకింగ్ పై రైతులకు అవగాహన

- వరి కోతలు చేపట్టరాదు.
- మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి..

**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 28 :** కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామంలో వరి పొలాలను మంగళవారం మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రానున్న రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులెవరు పంట కోతలు చేపట్టరాదని , పిడుగులు కూడా పడే అవకాశం ఉన్నందున చెట్ల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండరాదని సూచించారు. వరి కోతలు మొదలవుతున్నందున కోతల విషయంలో జాగ్రత్తలు పాటించాలని, త్వరలో ప్రారంభం కానున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నవీన్ , రైతులు పాల్గొన్నారు.

### పత్తి అమ్మకాలు.. స్లాట్ బుకింగ్ పై రైతులకు అవగాహన.

కూసుమంచి మండలం నేలపట్ల గ్రామంలో మంగళవారం కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ రైతులకు కపాస్ కిసాన్ ఆప్ గురించి అవగాహన కల్పించారు. రైతులు పత్తి అమ్మడానికి స్లాట్ ఏ విధంగా బుక్ చేసుకోవాలి, ఫోన్ నెంబర్ అప్డేషన్ మొదలగు వాటి గురించి రైతులకు వివరించారు. సీసీఐ కేంద్రాలలో ప్రత్తి అమ్మదలచిన రైతులు ముందుగానే ఏఈఓ ల వద్ద తేమశాతం పరీక్షించుకొని వెళ్లాలని, తేమ శాతం ఎనిమిది నుండి 12% లోపల ఉండేలా చూసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణాధికారులు వంశీ, నవీన్ , రైతులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీలకు మంజూరైన 37.40 కోట్లు కేంద్ర ప్రభుత్వ నిధులే



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (%ఖ×ఱఖీ%) ద్వారా టైర్ -3 మున్సిపాలిటీలైన కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలకు 37.40 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిన సందర్భంగా ప్రధాని శ్రీ నరేంద్ర మోడీకి, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఫోటోల కి మంగళవారం పాలాభిషేకం చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, ఇందురి తిరుమల వాసు, సుధవేణి మహేష్, ఇందూరి సత్యం మాట్లాడుతూ గత రెండు రోజులుగా కాంగ్రెస్ మరియు బి.ఆర్.ఎస్ నాయకులు కోరుట్ల మున్సిపల్ కు మంజూరు అయిన నిధులు తమ పార్టీ నేతలే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించారని గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఈ నిధులు పూర్తిగా కేంద్రం నుండి వచ్చినవే అని తెలిపారు. కేంద్రం లో కోరుట్ల నాయకుడు ధర్మపురి అరవింద్ ఉన్నారని, కేంద్ర నిధులు అడగకుండానే కోరుట్ల పట్టణానికి వస్తాయని, అడగందే అమ్మ అయినా అన్నం పెట్టదు కానీ మా నాయకుడు ధర్మపురి అరవింద్ అడగకుండానే కోరుట్లకు నవోదయ విద్యాలయాము, నియోజకవర్గములో కేంద్రీయ విద్యాలయం తీసుకొచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ మరియు బి. ఆర్.ఎస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధుల విషయంలో నిలదీయాలని అలాగే కేంద్రం ఇచ్చిన ఈ 37 కోట్ల 40 లక్షలు పట్టణంలో అన్ని వార్డులకు పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్,సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాసరావు, గిన్నెల శ్రీకాంత్, పోతుగంటి శ్రీనివాస్, పెండెం గణేష్, %శీఎ౩% మోర్చా జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఊరుమండ్ల చరణ్,ఉపాధ్యక్షులు అక్కినపల్లి వెంకటరమణ తోట రాజేశం, ఒటుౖజి నగేష్, మైదం సత్యనారాయణ, ఉప్పులూటి రాఘవులు,బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సడిగే మహేష్,జక్కుల ప్రవీణ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఎల్లాల నారాయణరెడ్డి,ఓం ప్రకాష్, నేమురి విజయ్,రాదారపు సత్యనారాయణ,గోనె రాజారాం, తోట రాజేశం, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్, తోట దుర్గప్రసాద్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మ సంతోష్,పంబల అజయ్, బల్క ప్రేమ్ సాగర్, మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆ ధైర్య పడవద్దు అండగా ఉంటాం

- పునరావాస కేంద్రాల వద్ద ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే
- ప్రజలకు భోజనం, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ
- ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా (కర్లపాలెం) :** ప్రజలు ఎవరు ఆ ధైర్య పడవద్దు అండగా ఉంటానని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు.కర్లపాలెం మండలం చిన్నపులుగువారిపాలెం గ్రామం లో మొంథా తుఫాన్ నేపథ్యంలో తుఫాన్ రక్షిత భవనం లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ చేరుకొని పరిశీలించి ప్రజలతో మమేకమై వారికి ఆహారం సదు-పాయం కల్పించే విధంగా ఏర్పాటు చేశారు. తదుపరి అయిన మాట్లాడుతూ కర్లపాలెం మండలంలో 20 గ్రామాలలో 17 కేంద్రాలు ఏర్పాటు చేశారు ఈ కేంద్రాలను బాపట్ల ఎమ్మెల్యే స్పందించారు. తరువాత ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాను ప్రభావం ముందే పసిగట్టి ప్రభుత్వం ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ముందు జాగ్రత్తగా చేయడం సంతోషిదాయకం అని అన్నారు. ఈ తుఫాను రాత్రికి తీరం దాటే అవకాశం ఉంది నేపథ్యంలో భారీ గాల్పులు భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉందని ఎందుకు ప్రజలు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు కోరారు. కేంద్రాల వద్ద ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మండల అధికారులు, టిడిపి పార్టీ నాయకులు, కూటమి నాయకులు ,కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.



# మరికల్ ఎంపిటిఓ కి ఘన సన్మానం



**నేటి సాక్షి నారాయణపేట, అక్టోబర్ 28 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పృథ్వీరాజ్ కి నారాయణపేట జిల్లా ఓబీసీ చైర్మన్ గొల్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో చాలువల పూలమాలతో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి, అంజయ్య, బొంత మొగులయ్య, గొల్ల రాజు కురువ విజయ్, కురసలి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం వంట పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలి



**నేటి సాక్షి,నారాయణపేట, అక్టోబర్ 28 :** పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ హెచ్ఎం భారతి ఆధ్వర్యంలో మంగళవారం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి మధ్యాహ్న భోజనం కి సంబంధించిన వంట పాత్రలను వంట కార్మికులకు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చినటువంటి వంట పాత్రలను శుభ్రంగా కడిగి విద్యార్థులకు ఆహారంను కూరగాయలను వంట చేయాలని ప్రతిరోజు మెన్ ప్రకారము ఆహారము వండాలి మరియు ప్రతిరోజు కూరగాయలు బియ్యాన్ని శుభ్రంగా కడగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ శిరీష మరియు వంట కార్మికులు కృష్ణవేణి ఇందిరమ్మ వెంకటమ్మ మేఘన పాల్గొన్నారు.

# చింతలకుంటను సందర్శించిన మండల అధికారులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 28 :** మండలంలోని బూరపల్లి వద్ద గల చింతలకుంట లో కి ఇటీవల కురుస్తున్న వర్షాలకు నీరు చేరాయి ముంత తుఫాను మూలంగా ప్రమాద పరిస్థితిలో చెరువు ఉండడంతో రైతుల సమాచారం మేరకు మండల స్థాయి అధికారులు చెరువును సందర్శించారు ప్రమాదకర స్థితిలో ఉన్న నీరుని మరువకుండా తరలించేలా చర్యలు తీసుకున్నారు రాబోయే కాలంలో కల్వర్టును నిర్మిస్తామని వారికి హామీ ఇచ్చారు రైతులు గ్రామస్తుల సలహా మేరకు మరో నీటిని మళ్ళించేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలా మాధవి ఇరిగేషన్ డిఈఈ బాబు రాజేంద్రప్రసాద్ ఆయకట్టు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

# కూసుమంచి ఎంఈఓగా రాయల వీరాస్వామి



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 28 :** కూసుమంచి మండల విద్యా శాఖ అధికారిగా రాయల వీరాస్వామి మంగళవారం నూతన బాధ్యతలు స్వీకరించారు.. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.. కలిసిన వారిలో చందన స్కూల్ కరస్పాండెంట్ బి. నాగార్జున, ప్రగతి స్కూల్ కరెస్పాండంట్ కె. సీతారాములు, విద్యా వికాస్ విద్యా నీకేతన్ కరెస్పాండంట్ దార. శేఖర్ ,విజన్ స్కూల్ కరెస్పాండంట్ ఎండీ అజ్జు ఉన్నారు.

# నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తే చర్యలు

**నేటి సాక్షి కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని కిరాణా దుకాణాలు మరియు ప్లాస్టిక్ ఏజెన్సీలను మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను స్వాధీన పరుచుకొని 8000/- రూపాయలు జరిమానాలు విధించడంతో పాటు, బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించడం జరిగింది.దీనిని ఉదేశించి మున్సిపల్ కమీషనర్ రవీందర్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి. లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, మరియు ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలని తెలిపారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో %ూఔవీ%–2019 చట్టం ప్రకారం జరిమానా విధించబడునున్నారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ,అశోక్, రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, హేమంత్, రాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎదలకుంట చెరువుకు కల్వర్టును నిర్మించిన గువ్వల రమేష్ రెడ్డి




**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి అక్టోబర్ 28 :** మంతా తుఫాన్ మూలంగా మండలంలోని పలు చెరువులు కుంటలు నిండుకుండలా మారాయి ఈ క్రమంలో గడ్డం వారి పల్లి పంచాయతీ తెల్ల నీళ్లపల్లి సమీపంలోని ఎదలకుంట తుఫాన్ ప్రభావం మూలంగా నిండుకుండలా మారింది మరవ నీరు ప్రమాద పరిస్థితుల్లో ఉండగా వెంటనే స్పందించిన మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి కుంటను సందర్శించారు యుద్ధ ప్రాతిపదికన కుంటకు కల్వర్టును ఏర్పాటు చేసి నీటిని దిగువ ప్రాంతానికి సురక్షితంగా వెళ్లే ఏర్పాటు చేశారు దీంతో చెరువు మొరవా ప్రమాదం తప్పింది అదేవిధంగా మండల వ్యాప్తంగా ఎలాంటి ప్రమాదం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వారికి గువ్వల రమేష్ రెడ్డి సూచించారు తెల్లనీలపల్లి ఎద్దలకుంట కల్వర్టును యుద్ధ ప్రాతిపదికన నిర్మించి ప్రమాదం నుంచి బయటపడేసిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డికి రైతులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు

## ఉపాధి హామీ గ్రామసభ




**నేటి సాక్షి,గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్):** గన్నేరువరం మండలం,గునుకుల కొండాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 2026–27 ఆర్థిక సంవత్సరంకుగాను ఉపాధి హామీలో జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి 100 రోజులులబ్ది చేకూరేలా పని కల్పించే విధంగా నూతన పనులను ఎంపిక చేసి అంచనాలను తయారు చేయడం జరిగింది. ఉపాధి హామీలో చెప్పట్టే పనులు వ్యవసాయ పొలాలకు మట్టి రోడ్డు నిర్మాణాలు, అర్హత కలిగిన రైతులకు పశు వుల పాకలు, గొర్రెల పాకలు, మొక్కల పెంపకం, ఉద్యానవన మొక్కల పెంపకం, అర్హత కలిగిన కుటుంబానికి వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణాలు, నాడెప్ కంపోస్ట్ పిట్ లు నిర్మించుకోవచ్చు అని గునుకుల కొండాపూర్ పంచాయతీ కార్యదర్శి పి. రాజేష్ గ్రామసభ వేదికగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ డైరెక్టర్ న్యాలపట్ల కనకయ్య గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ హన్మాండ్ల యాదగిరి, ANM లు పద్మ, మంగ,కారోబార్ ముల్కల అంజయ్య, గ్రామ పెద్ద మనుషులు హనుమండ్ల నరసయ్య, న్యాలపట్ల రాజయ్య గౌడ్, రైతులు మరియు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు సన్మానం



**నీటి సాక్షి జిన్నారం: (బొల్లారం మున్సిపాలిటీ ) :**బొల్లారం పారిశ్రామిక వాడలో నివసించే ఉత్తర భారతీయ మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా కార్తీక మాసంలో చట్ పూజలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సూర్య భగవాన్ ఆలయంలో జరిగిన పూజల్లో ఎస్పీ పరితోష్ పంకజ్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పోలీస్ శాఖ తరఫున ఏర్పాటుచేసిన ప్రత్యేక బందోబస్తును ఆయన పర్యవేక్షించారు.ఈ సందర్భంగా స్థానిక యువజన నాయకుడు వి.ప్రవీణ్ రెడ్డి, దిననాథ్, మహిళా సేవా సమితి సభ్యుల ఆధ్వర్యంలో ఎస్పీని, పటాన్చెరువు డిఎస్పి ప్రభాకర్'లను కలిసి ఘనంగా సన్మానించారు. ప్రశాంతమైన వాతావరణంలో పూజలు జరుపుకునేలా సహకరించడం పై ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లక్కన్, యువజన నాయకులు మధుకర్ రెడ్డి, సాయి, అంబి మహిళా సేవా సమితి సభ్యులు దుర్గవతి దేవి, గీత దేవి, ఆషా, ఆర్తి, పూనమ్, మీరా, చోటి, మున్సిపల్ ప్రజలు పాల్గొన్నారు.

# ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

- **తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి.**
- **వికారాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ విజయ్ సునీల్.**

**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా కేంద్రం లో నీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కస్టమర్లను ఖాతాలను ఆక్టివేట్ చేయాలని, డిపాజిట్స్ క్లెయిమ్ చేసుకోవాలని, కేవైసీ వివరాలను నమోదు చేసుకోవాలని కోరుతోంది.తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (టి.జి.బి), ప్రభుత్వ యాజమాన్యం షెడ్యూల్డ్ బ్యాంక్, తన విలువైన కస్టమర్లను, ప్రజలను కింది అంశాలపై దృష్టి సారించమని విజ్ఞప్తి చేస్తోంది అక్టివేట్ కాని ఖాతాలు (ఇనొపరేటివ్ అకౌంట్స్), క్లెయిమ్ చేయని డిపాజిట్లు (అంకులయిమేడ్ డిపాజిట్స్) రీఫ్రెష్ కేవైసీ (ఆర్ ఇ కేవైసీ ) చేసుకొమ్మని తెలియజేస్తున్నది. భారత రిజర్వ్ బ్యాంక్ ఆర్బిఐ,భారత ప్రభుత్వ సూచనల ప్రకారం, టీ జి బి ఈ క్రింది అంశాలపై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది: అందరు కస్టమర్లు తమ కేవైసీ యువర్ కస్టమర్ వివరాలు బ్యాంక్‌లో అప్‌డేట్ అయినట్లు నిర్ధారించుకోవాలి.దీనివల్ల ఖాతాలు సక్రియంగా ఉంటాయి. కస్టమర్లు సరైన గుర్తింపు పత్రం చిరునామా పత్రాలతో సమీప శాఖను సందర్శించి కేవైసీ అప్‌డేట్ చేయవచ్చు.అలాగే, కస్టమర్ సర్వీస్ పాయింట్లు ( సి ఎస్ పి పాయింట్స్) వద్ద కూడా కేవైసీ పత్రాలు సమర్పించవచ్చు.రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం కస్టమర్ లావాదేవీలు జరగని సేవింగ్స్ లేదా కరెంట్ ఖాతాలు ఉన్న కస్టమర్లు తమ శాఖలను సంప్రదించి, కేవైసీ పత్రాలు సమర్పించి ఖాతాలను తిరిగి సక్రియం చేసుకోవచ్చు. 10 సంవత్సరాలకుపైగా క్లెయిమ్ చేయని నిక్షేపాలను బ్యాంక్, భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహించే డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ( డి ఈ ఏ) ఫండ్‌కు బదిలీ చేసింది. డి ఈ ఏకస్టమర్లు లేదా మరణించిన డిపాజిటర్ల చట్టబద్ధ వారసులు అవసరమైన పత్రాలను సమర్పించి ఏ శాఖలోనైనా ఈ డిపాజిట్లను క్లెయిమ్ చేసుకోవచ్చు.ఇలాంటి క్లెయిమ్ చేయని డిపాజిట్ల వివరాలు బ్యాంక్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి: "మా బ్యాంకు ఖాతాదారులు ముందుకు వచ్చి తమ కేవైసీ వివరాలను ( కేవైసీ డీటెయిల్స్) అప్డేట్ చేయించుకోవాలని, ఇనొపరేటివ్ ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేసుకోవాలని, తమకు లేదా కుటుంబ సభ్యులకు చెందిన అంకులయిమేడ్ డిపాజిట్స్ ఉన్నట్లయితే వాటిని క్లెయిమ్ చేసుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ తన వినియోగదారులకు పారదర్శకత, విశ్వసనీయత, మరియు సామర్థ్యంతో సేవలు అందించడానికి కట్టుబడి ఉంది అని తెలిపారు.



# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం



- **రాయల చెరువు సురక్షితమే..**
- **గ్రామాలు చిట్టత్తూరు,కాలేపల్లి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం: ఎమ్మెల్యే**
- **పిల్లారి కోన చెరువుకు జలహారతి పట్టిన ఎమ్మెల్యే పులివర్తి నాని**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** ముంథాన్ తుపాను వల్ల రాయల చెరువుకు ఎటువంటి ప్రమాదం లేదని సురక్షితమైనని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు మంగళవారం ఆర్డీవో రామ్మోహన్ తో కలిసి రాయల చెరువులో నీటిమట్టాన్ని , గుర్రప్ప తూము, మిద్దె పైకి వెళ్ళి చెరువును పరిశీలించారు చెరువు గట్టు పై ఉన్న మ–ంళ్ళపొదలును ఎన్ ఆర్ జి యస్ పనులు ద్వారా తొలగించాలని ఎపిఓ సుజాత ను ఆదేశించారు ముందుగా రామచంద్రపురం ఎస్టీ కాలనీలో తుఫానుకు పూరి గుడిసె పై విరిగిపడిన చెట్టు. పూరి గుడిసెలో ఎవరూ లేనందున ప్రమాదం తప్పింది. బాధితులను ఎమ్మెల్యే పులివర్తి నాని, అధికారులు నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు తక్షణ సహాయం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా పక్క గృహాన్ని మంజూరు చేయించాలని హౌసింగ్ ఏఈని ఆదేశించారు అనంతరం కాలేపల్లి చిత్తూరు గ్రామాలను సందర్శించారు ముంపు గ్రామాల రైతులతో ముఖాముఖి మాట్లాడారు చిట్టతూరు మహిళలు గత ఆరు నెలలుగా మంచినీటి సమస్య ఎదుర్కొంటున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో చర్చించి రెండు రోజుల్లో మంచినీటి సమస్యను పరిష్కరిస్తామని మహిళలు హామీ ఇచ్చారు.పిల్లారి కోన చెరువును సందర్శించి అధికారులతో కలిసి ఎమ్మెల్యే జల హారతి ఇచ్చారు రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో రాయలచెరువు నీటి సంఘం ఉపాధ్యక్షులు త్యాగరాజులు మండల పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమల రెడ్డి సీనియర్ నాయకులు చిన్నబాబు, తానికొండ కేశవులు నాయుడు, కొట్టే నరసింహారెడ్డి, కొట్టే గిరిధర్ రెడ్డి ,కోరాహరి ప్రసాద్ , పసుపులేటి విజయ కుమార్, లెక్కల సురేంద్ర ,తానికొండ రెడ్డప్ప నాయుడు, కొల్లం గుంట ముని రామిరెడ్డి,కొట్టే ధనుంజయ రెడ్డి,డి హరిప్రసాద్ ,కోటేశ్వర్ రెడ్డి, చెరుకూరి రవి, కొడవటిగంటి జగదీష్, రమేష్ రాయలు, సాయి ప్రతాప్, కమలాకర్ రెడ్డి, విజయ కుమార్ రెడ్డి,ఎమ్మార్వో మధుసూదన్ రావు, ఇరిగేషన్ ఎఈ ఎత్తిరాజులు,ఇంచార్జి ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల వ్యవసాయ అధికారి మమత,ఎపియం గురుమూర్తి, ఎలక్ట్రికల్ ఎఇ గిరిధర్,ఎపిఓ సుజాత, తదితరులు పాల్గొన్నారు

# విపత్కర పరిస్థితుల్లో ఉన్నవారిని ఆదుకోవాలి

- **పునరావాస కేంద్రాల్లో అల్పాహారం అందజేత**
- **అందజేస్తున్న అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్**

**నేటి సాక్షి, బాపట్ల జిల్లా,(కర్లపాలెం) :** మొంథా తుఫాన్ కారణంగా బాపట్ల నియోజకవర్గం గణపవరం బాపూజీ కాలనీ సందర్శించిన, ముంపు ప్రాంతాల్లో ఉన్నటువంటి వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు రావాలని అలాగే అక్కడ ఉన్నటువంటి వారికి మంగళవారం అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ వారికి వాటర్ బాటిల్ బ్రెడ్డు బిస్కెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూబీ తుఫాన్ రక్షణ చర్యల్లో ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో కృషి చేస్తుందన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ, సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లాలకు ఇంచార్జిలుగా నియమించడం, పునరావాస కేంద్రాలతో పాటు ఆరోగ్య రక్షణ చర్యలు కూడా చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో తుఫాను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉందని అన్నారు.. ప్రజలు ఎవరు అధైర్య పడకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అత్యవసరమైతే తప్ప బయటకి ఎవరు రావద్దని జిల్లా అధికారుల సూచనలను పాటిస్తూ ఈ రెండు రోజులు సమన్వయం పాటించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు తూర్పు సత్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ తులసి కుమారి, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు...



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో ప్రజలకు లాభం లేదు

- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- షాద్‌నగర్ లో కవితకు ఘన స్వాగతం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి
- పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమం



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28 :** తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగేది ఏమీ లేదని జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శించడానికి వెళ్తున్న సందర్భంలో బెంగుళూరు హైదరాబాద్ జాతీయ రహదారి షాద్‌నగర్ వద్ద రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ చీమల రమేశ్ కురుమ, ఆద్వర్యంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్,మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తఫా తదితలతో కలిసి ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా విలేఖర్లు అడిగిన ప్రశ్నలకు జవాబుగా తెలంగాణలో జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమిలేదన్నారు. జాగృతి ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ఈ యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. కేవలం ఉచిత బస్సులు మాత్రమే ఇచ్చి మిగతా ముఖ్యమైన హామీలు పింఛన్లు ఇండ్లు తదితర అంశాల విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారని కవిత విమర్శించారు. ప్రజలను మేల్కొల్పి వారిలో చైతన్యం తెచ్చే విధంగా తన పర్యటనలు కొనసాగుతాయని ఆమె సందర్భంగా తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కు సంబంధించి జరుగుతున్న నిర్లక్ష్యం పై నిలదీసేందుకు తమ పోరాటాలు కొనసాగుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ,ఉదయ బాను షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య,కొత్తూరు కుమార్ మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురమ , పరూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్,నరేందర్ గోపు వర్ష జాగృతి శ్రేణులు, మహిళలు మంగళ హరతులతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి ఘన స్వాగతం పలికారు..

# బార్ అసోసియేషన్ అధ్యక్షుని గా గాండ్ల సత్యనారాయణ



**నేటి సాక్షి - లక్షెట్టిపేట(రేగుంట ప్రసాద్): అక్టోబర్ 28:** బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నుకున్న గాండ్ల సత్యనారాయణను జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ మంగళవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులకు సేవలందించే క్రమంలో బార్ అసోసియేషన్ మార్గదర్శకంగా ఉండాలన్నారు. పెండింగ్ కేసులను వీలైనంత మేరకు న్యాయవాదులు రాజీ మార్గం ద్వారా పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కాగా, గత బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కొమిరెడ్డి సత్తన్న కు, గాండ్ల సత్యనారాయణ కు సమాన ఓట్లు పోల్ కావడంతో నిబంధనల మేరకు ఆరు నెలల చొప్పున పదవీ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. దాంట్లో భాగంగానే గాండ్ల సత్యనారాయణ అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేశారని తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సత్యనారాయణ తనకు సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ అజయ్ కుమార్, మాజీ అధ్యక్షులు కొమిరెడ్డి సత్తన్న, ఎలక్షన్ కమిషనర్ గోవిందరావు, ఏజీపీ బి సంతోష్, వైస్ ప్రెసిడెంట్ నలినీకాంత్, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, జాయింట్ సెక్రెటరీ ఎన్ సత్య గౌడ్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వరరావు, భూమారెడ్డి, సురేందర్, శ్రీధర్, కిరణ్ కుమార్, రవీందర్, రవికుమార్, జి పద్మ, రహమతుల్లా, రాజేశ్వర్, సదాశివ్, శివశంకర్, గణేష్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ అంటే కేవలం ఒక విధి కాదు ఇది ఒక దృక్పథం

- అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి...జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత
- విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత



**నేటి సాక్షి(పూరెళ్ల బాపు) జగిత్యాల టౌన్ :** అక్టోబర్ 31 న సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి అక్టోబర్ చివరి వారంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సందర్భంలో మంగళవారం రోజున జగిత్యాల జిల్లా అధికారుల సమీకృత సముదాయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను సమీక్షా సమావేశం మందిరంలో నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బిఎస్ లత అధ్యక్షత వహించి జిల్లా అధికారుల సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన మీటింగ్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూ మనందరం నైతికత పారదర్శకత మరియు సేవల పట్ల బాధ్యతగా పనిచేయాలని అవినీతి నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అలాగే మన పనిలో నైతిక విలువలను పాటిస్తూ నిజాయితీకి ప్రాధాన్యమిస్తూ అప్రమత్తంగా ఉంటూ మన ప్రజాస్వామ్యాన్ని బలపరచాలని కోరారు. మనందరం అవినీతికి వ్యతిరేకంగా పోరారని, కలిసి పనిచేయాలని ఉద్యోగులకు దిశా నిర్దేశం చేశారు. ఉద్యోగులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. మనమంతా నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అదనపు కలెక్టర్ సూచించారు. అవినీతి అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వామ్యం కావాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డి.డబ్ల్యూ.వో బోనగిరి నరేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారిణి జి. సునీత, విజిలెన్స్ సి.ఐ ప్రశాంత్ రావు, డిప్యూటీ ఇంజనీర్ విజయ్ శేఖర్, ఏఈఈ సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హకీమ్,విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఋణం తీర్చుకోలేము

- బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు ఫుల్లెల జగన్ మోహన్



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :** గన్నేరువరం మండలలోని మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కోసం 77 కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించినందున మంగళవారం రోజున మానేరు బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు ఫుల్లెల జగన్ మోహన్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మ పుప్పాల రఘు బ్రిడ్జి సాధన సమితి ప్రధాన కార్యదర్శి పుల్లెల రాము తో కలిసి కరీంనగర్ జిల్లా కేంద్రం లోని మహాశక్తి ఆలయం లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు పుష్ప గుచ్చం ఇచ్చి శాలువా తో ఘనంగా సన్మానించి గన్నేరువరం మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లెల జగన్ మోహన్ మాట్లాడుతు గత 40 సంవత్సరాలుగా పరిష్కారం కాని గన్నేరువరం మండల ప్రజల చిరకాల కోరిక ఐన మానేరు వాగు మీద బ్రిడ్జి నిర్మాణం కోసం, గన్నేరువరం మండల అభివృద్ధి కోసం, ఇచ్చిన మాట కోసం, పట్టు వదలని విక్రమార్కుడి లాగ ఆకుంటిత దిక్ష తో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని ఒప్పించి బ్రిడ్జి నిర్మాణ అనుమతులు ఇప్పించి అతి తక్కువ కాలంలోనె నిధుల విడుదలకు సహకరించిన బండి సంజయ్ కు గన్నేరువరం మండల ప్రజలు రుణపడి ఉంటారని బ్రిడ్జి నిర్మాణం చొక్కారావు పల్లి ఖాజీపూర్ మధ్య కాకుండా గన్నేరువరం ఎలగందుల మధ్య చేపడితే మండల ప్రజలకు సౌకర్యంగా ఉండటమే కాకుండా కరీంనగర్ జిల్లా కేంద్రానికి దూరం తగ్గుతుందని బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం వెంటనే శంకుస్థాపన చేయాలని తెలియజేశారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయాలి

**ఎంపీ-డాక్టర్ బైరెడ్డి శబరి కి వినతి పత్రం సమర్పించిన సర్పంచ్-చింతల.నారాయణ**



**నేటి సాక్షి పాములపాడు అక్టోబర్ 28 :** పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను మంజూరు చేయాలని కోరుతూ నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామ సర్పంచ్ చింతల నారాయణ వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతల నారాయణ మాట్లాడుతూ మా గ్రామంలో 2014- 2019 సంవత్సరంలో మినరల్ ప్లాంట్ ఏర్పాటు చేశారని, కానీ ఆ ప్లాంట్ కొద్ది కాలంలోనే మరమ్మతులకు గురైందని, నేను మరమ్మతులకు ప్రయత్నించిన ఫలితం లేకపోయిందని, టెక్నికల్ ప్రాబ్లమ్ ఉందన్నారు. కావున మా ఊరు మీద దయ ఉంచి కొత్త వాటర్ ప్లాంట్ మంజూరు చేయవలసిందిగా కోరుచున్నామన్నారు. ప్లాంట్ కు కావాల్సిన గది, నీరు అందుబాటులో ఉన్నాయని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి గ్రామ సర్పంచ్ చింతల.నారాయణ తెలిపారు. ఈ సమావేశంలో. యువ నాయకుడు టిడిపి యువ నాయకుడు చింతల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా పద్మావతి నియామకం



**నేటి సాక్షి ఉప్పల్ అక్టోబర్28 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన జె.పద్మావతి ని తెలంగాణా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినట్లు హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమితులైన జె.పద్మావతి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమించినందుకు చైర్మన్ మాధవ్, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని, బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని స్పష్టం చేశారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన పద్మావతి కి సంస్థ సభ్యులు, పుర ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించారు.

# జిల్లాలో పేకాట స్థావరల పై సీసీఎస్ పోలీసుల దాడి

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో అక్రమ కార్యక్రమాలపై పటిష్ఠ నిఘా**

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో అక్రమ కార్యక్రమాలపై పటిష్ఠ నిఘా పక్క సమాచారంతో కోరుట్ల పట్టణంలో అష్టలక్ష్మి ఆలయ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు పేకాట స్థావరం పై సీసీఎస్ పోలీసులు దాడి చేసి 10 మందిని అదుపులోనికి తీసుకొని వారి వద్ద నుండి 22,050/- నగదు,5 మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం కోరుట్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. మేడిపల్లి మం. కల్వకోట గ్రామ శివారులో పేకాట స్థావరం పై దాడి చేసి 7 గురిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 7,320/- నగదు,7 మొబైల్స్ స్వాధీనం చేసుకొని విచారణ నిమిత్తం మేడిపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి, పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడిన, నిర్వహణ స్థావరాలు ఏర్పాటు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.


# రాష్ట్రమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన సిహెచ్ యాదయ్య




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవంగ్గము కీ చెందిన సిహెచ్ యాదయ్య.. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైఫ్ చైర్మన్ సిహెచ్ యాదయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# మూణ్నాళ్ల ముచ్చట మారిన వెలుగులు





**నేటి సాక్షి నంద్యాల పాములపాడు అక్టోబర్ 28 :** నంద్యాల జిల్లా పాములపాడు మండలం మరో వైపు రాజకీయ మలుపులతో రోడ్డు మన్నికపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్ హెచ్ రహదారిపై పబ్లిక్ టాయిలెట్స్ ఒకవైపు పనులు జరుగుతునే ఉన్న మరోవైపు రోడ్డు పై అక్కడక్కడ ఉండవలసిన సేఫ్టీ సిసి కెమెరాలు కనిపించడం లేదు. అప్పుడే అక్కడక్కడ చిన్నచిన్న గుంతలు ఏర్పడుతున్నాయి. 340 సి రహదారి విస్తరణను పరిశీలించాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వెళు న్నారా ? ఈ రహదారి తొలిదశలోనే నాణ్యతకు బయటికి వచ్చినప్పటికీ వాటి ప్యాచ్ వర్క్ లతో గుంతలు ముస్తాబు చేశారు. నిబంధనలు 'బైపాస్' చేస్తూ.. జాతీయ రహదారి 340సీ కోసం మొదట ఇచ్చిన ప్లాన్ అప్రూవల్కు భిన్నంగా అక్కడక్కడా అలైన్మెంట్ మార్పులు చోటు చేసు కుంటున్నాయి. రుద్రవరం గ్రామంలో ఒకవైపు సర్వీసు రోడ్డు పూర్తి కాలేదు. అవార్డులో ఉన్న స్థలాల కంటే ఎక్కువ స్థలాలు కావాలంటూ కాంట్రాక్టర్లు బాధితులను ఒత్తిడికి గురి చేస్తున్నారని బాధితులు న్యాయం కోసం హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టులో పి ఎస్ కే కంపెనీ కాంట్రాక్టర్ న్యాయస్థానం జడ్జి ముందు వారి స్థలాలు మాకు అవసరం లేదని మాకు కావాల్సిన 48 మీటర్లు మాకు ఉందని న్యాయస్థానంలో కాంట్రాక్టర్ న్యాయవాది ముందు తెలిపారు. అయితే హైకోర్టులో పిటిషన్ వేసిన బాధితులకు స్థలం విషయంలో అధికారులు,కాంట్రాక్టర్ లు జోక్యం చేసుకోరాదని తీర్పు నిచ్చింది. కొన్ని రోజుల తర్వాత మళ్లీ సమస్యను మొదటికి తీసుకొచ్చారు స్థలాలు ఇవ్వాలంటూ బాధితులను ఒత్తిడికి గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పును పి ఎస్ కే కాంట్రాక్టర్ పక్కన పెట్టారు. అలాగే ఆత్మకూరు పట్టణ శివారులో బైపాస్ రహదారిలో బటర్ పై వీధి దీపాలు వెలగటం లేదుని వీటిని రెండు వారాల క్రితమే ఏర్పాటు చేశారు. దీపాలు వెలగక జాతీయ రహదారిపై చీకట్లు కమ్ముకున్నాయి. అండర్ పాస్ వద్ద రహదారి నుంచి వాహనాలు బయటకు వచ్చే మలుపు వద్ద దీపాలు పని చేయడం లేదు. అక్కడే సర్కిల్ క్రాసింగ్ ఉండడంతో చీకటి కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ప్రతి ఫ్లైఓవర్ కి బయటకు ఉబ్బుతుంది వీటికి బయటకు వచ్చిన వాటికి రాడ్లు తో మిషన్ ద్వారా లోపలికి పంపిస్తు మరమ్మతులు చేస్తున్నారు. కొన్ని రోజులకేనా ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. 340 సి రహదారి విస్తరణను పరిశీలించాల్సిన అధికారులు చూసి చూడనట్టుగా వెళ్తున్నారు. కొన్నిచోట్ల సర్వీస్ రోడ్డులు డిజైన్ ప్రమాణాలు ముఖ్యంగా కింది విధంగా ఉండాలి ఎన్ హెచ్ రికార్డు లో ఉన్న వాహన సాఫీగా వెళ్లేందుకు కనీసం రెండు లేన్‌లు ఏర్పాటు చేసి సర్వీస్ రోడ్లు కనీసం 7.5 నుంచి 8.5 మీటర్ల వెడల్పుతో ఉండాలి. ఉదాహరణకు, కొన్ని ప్రాజెక్టుల్లో 7.5 మీటర్లు నుండి 11 మీటర్ల వరకు క్యారేజ్వే వెడల్పును ఉంచడం జరుగుతుంది. రోడ్డు క్రాష్ బారియర్స్ కు సరైన నిర్వాహక సౌకర్యాలు ఉండాలి. కానీ కాంట్రాక్టర్లు వేసే సర్వీస్ రోడ్లు ఒక సింగిల్ లైన్ రోడ్డు ఏర్పాటు చేశారు. వాహనాలు సాఫీగా వెళ్లందుకు లేకుండా సర్వీస్ రోడ్లు స్థలం చాలక ఇరుగ్గా మారుతున్నాయి. ఇన్ని ప్రధాన సమస్యలు ఉన్నప్పటికీ తప్పులు కప్పిపుచ్చడానికి నేషనల్ పిడి అధికారి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి ! నేషనల్ హైవే పిడీ నిర్లక్ష్యంగా వివరించడంపై వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్టోబర్ నెలలో ఎన్ హెచ్ పిడి బదిలీపై వెళ్తారని, బదిలీపై వెళ్లకముందే రోడ్డును ప్రారంభించాలని అక్కడక్కడ పనులు ఉన్నప్పటికీ రోడ్డును ప్రారంభించారని ఆరోపణ వినిపిస్తున్నాయి.

### అత్యవసర రహదారి ఎక్కడ ?..

అత్యవసర పరిస్థితుల్లో వెళ్లడానికి అంబులెన్స్ లు, విఐపి కార్లు , అగ్రికల్చర్ కు, మూడు చక్రాల ఆటోలు, బైక్ లు వంటి వాహనాలు టోల్ ప్లాజా మీదుగా వెళ్లడానికి ఇరుకు రహదారి లో పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. డ్రైనేజీ కాలువపై ఆటోలు , బైకులు, వెళుతున్నాయి. అగ్రికల్చర్ సంబంధించిన ట్రాక్టర్లు అధికలోడుతో డ్రెయిన్ కాలువపై వెళితే ప్రమాదం సంభవిస్తే పరిస్థితి అక్కడ ఉంది ఆదివారం రోజున బైకుపై నుంచి ఇద్దరు వ్యక్తులు కిందపడి గాయలతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. పిడి నిర్లక్ష్యం వల్లే వీటికి ప్రధాన కారణం అని వాహనదారుల నుంచి విమర్శలు వస్తున్నాయి.

# విజిలెన్స్ అవగాహనా వారోత్సవాలు



జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

**నేటి సాక్షి :** విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 లో భాగంగా డైరెక్టర్ జనరల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శిఖగోయల్ ఆదేశానుసారం హైదరాబాద్ రూరల్ యూనిట్ రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఈరోజు 28-10 -2025 నాడు వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి నిజాయితిగా ఉండాలని, ప్రభుత్వ శాఖ ల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్సు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. "విజిలెన్సు- అందరి బాధ్యత" అనేది ఉద్యోగులు గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ప్రతి శాఖ ఉద్యోగి తన పరిధి లో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ,ఎటువంటి ప్రతి ఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలు జరపాలని, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను ప్రతి మండలంలో ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తో విధి నిర్వహణలో నిజాయితీ తో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతయుతంగా వ్యవహరించడం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టు బడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, (లోకల్ బాడీస్) అదనపు కలెక్టర్ సుదీర్, ఆర్ డి ఓ మంగీ లాల్ , విజిలెన్స్ అధికారులు రఘు రామ్ , శ్రీనివాస్ రావు ,వెంకట్ రెడ్డి , కలెక్టరేట్ ఏ ఓ పర్వీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లో జరిగిన సంఘటన కు బాధ్యున్ని కఠినంగా శిక్షించాలి

- **కురిక్యాల పాఠశాల లో జరిగిన సంఘటన కు బాధ్యున్ని కఠినంగా శిక్షించాలి**



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాల గ్రామం లోని జెడ్ పి హెచ్ ఎస్ లో బాలికల పట్ల జరిగిన అమానుష సంఘటనను ఖండించి దోషులను శిక్షించాలని డిమాండ్ చేసిన భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు" కురిక్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న యాకూబ్ పాషా గత కొంతకాలంగా బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం బాలికలను వేధించడం జరుగుతూ వస్తుంది విషయం తెలిసి ఉపాధ్యాయులు యాకూబ్ పాషా నీ వాసు హెచ్చరించినప్పటికిని తన ప్రవర్తనను మార్చుకొనక అమ్మాయిల వాష్ రూమ్ లో సీక్రెట్ గా కెమెరా అమర్చి వీడియోలు తీసి అమ్మాయిలను బ్లాక్ మెయిల్ చేస్తున్న విషయాన్ని ఖండించడం జరిగింది. ఈ విషయాన్ని ఉన్నత అధికారులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహించిన ప్రధానోపాధ్యాయురాలు కమలను సస్పెండ్ చేయడం కాదు పూర్తిగా విధుల నుంచి తొలగించాలని మిగతా ఉపాధ్యాయ బృందాన్ని కూడా సస్పెండ్ చేయాలని నిందితుడైన యాకూబ్ పాషాను విధులనుంచి తొలగించి ఫోక్సో చట్టం కింద అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం కార్యదర్శి సింగం గంగాధర్ ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు అరవ లక్ష్మి సామాజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ పట్టణ అధ్యక్షులు బొందుకూరు శ్రీనివాస్ కొత్తకొండ బాలన్న నరేందుల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్ వేముల దేవరాజం సిరిపురం గంగారాం భాషెట్టి దుబ్బరాజం రాయికల్ రామచంద్రం కె ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం

### పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా రక్తదాన క్యాంప్




**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలోని.. పోలీస్ అమరవీరుల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో.. గురువారం ఉదయం 8 గంటలకు.. రక్తదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కాబట్టి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు మరియు యూత్ సభ్యులు అందరూ ఈ యొక్క రక్తదాన క్యాంపులో పాల్గొని విజయవంతం చేయాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్, మహేశ్వరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పిలుపునివ్వడం జరిగింది

# కవితమ్మ బాటలో పల్నాటి నరేష్ నేత

### ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక సమితి వ్యవస్థాపకులు పల్నాటి నరేష్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన పల్నాటి నరేష్ నేత.. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టు పర్యటన కార్యక్రమంలో భాగంగా.. షాద్నగర్లో జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా. పల్నాటి నరేష్ నేత మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు కేవలం ఉచిత బస్సు మాత్రమే ఇచ్చి మిగతా హామీలను అమలు చేయడం లేదని తెలియజేస్తూ.. ప్రజలను మేల్కొల్పి వారిలో చైతన్యం తెచ్చే విధంగా. కవితమ్మ పోరాటాలకు మేము సైతం సిద్ధంగా ఉన్నామని పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది

# కొనుగోలు కేంద్ర్రాల్లో ధాన్యం విక్రయించాలి

### పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 28 :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని పిఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మాందాపూర్, వట్టిపల్లి, ఇటిక్యాల, పీర్లపల్లి గ్రామాల్లో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. బయట దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వరి ధాన్యాన్ని రైతులు ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని కోరారు. ప్రస్తుతం వర్షాల పడుతున్న క్రమంలో రైతులు ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో వసంతారావు, తహసిల్దార్ నిర్మల, పీఏసీఎస్ డైరెక్టర్ జశ్వంత్ రెడ్డి, కొండపోచమ్మ డైరెక్టర్ వెంకట్రామిరెడ్డి, వివిధ పార్టీల నాయకులు విజయకుమార్, రాజిరెడ్డి, అమరేందర్ రెడ్డి, బిక్షపతి, చంద్రశేఖర్, యాదవ రెడ్డి, రవీందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యాదగిరి, కరుణాకర్, రాజు, రమేష్, నర్సింలు, పిఎస్ఎస్ సీఈఓ రాములు, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో మేరా యువభారత్

- **దేశ నిర్మాణం దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్- ధర్మపురి అరవింద్ నిజామాబాదు పార్లమెంట్ సభ్యులు**



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లో చురుకుగా పాలుపంచుకోవాల్సిందిగా యువతకు, విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, తెలంగాణ పౌరులకు శ్రీ ధర్మపురి అరవింద్ ఈ రోజు విజ్ఞప్తి చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ (MY Bharat) పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. స్థానిక నిజామాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగిత్యాల జిల్లాకు సంబంధించి మంగళవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ ధర్మపురి అరవింద్ పార్లమెంట్ సభ్యులు ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారనీ, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలనీ శ్రీ ధర్మపురి అరవింద్ విజ్ఞప్తి చేశారు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను పోషించారని శ్రీ ధర్మపురి అరవింద్ గారు ముఖ్యంగా ప్రస్తావించారు. "ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు" అని మంత్రి స్పష్టం చేశారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జీవితం, నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శభావనలను ఒక ఉత్సవంగా జరుపుకొనే కార్యక్రమమే సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ అని పార్లమెంట్ సభ్యులు అభివర్ణించారు. స్థానిక ఎమ్మెల్యే శ్రీ ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా,నిజామాబాద్ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, మేరా యువభారత్ జగిత్యాల్ జిల్లా ప్రోగ్రాం అధికారి బి. రవీందర్ తదితరులు యువజన సంఘాల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## నేపథ్యం

సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లో భాగంగా తెలంగాణ అంతటా యువతను భాగస్వాములను చేస్తూ రాబోయే రెండు నెలల్లో పాదయాత్రలు, ప్రతిజ్ఞ కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. భారత్‌ను సమైక్యపరచడంలో సర్దార్ పటేల్ అందించిన సుదీర్ఘ వారసత్వాన్ని గౌరవించుకొంటూ, యువజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత భావనలను నింపాలన్నదే ఈ కార్యక్రమం సంకల్పంగా ఉంది. దేశ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత నుంచి ప్రేరణను పొంది, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' సహకారంతో 'వికసిత్ భారత్ పాదయాత్రల'ను ఏర్పాటు చేస్తోంది. ఈ యాత్రలను దేశాభిమానాన్ని పెంచడానికీ, ఏకతను బలపరచడానికీ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికీ దేశం నలుమూలలా నిర్వహిస్తున్నారు. ఈ దార్శనికతలో ఓ విడదీయరాని భాగమే సర్దార్ఏ150 యూనిటీ మార్చ్‌లు. ఇవి 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువజనులు తమ దైనందిన జీవనంలో పాటించేలా వారిలో ప్రేరణను కలిగిస్తాయి. ఈ ప్రచారోద్యమాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ నెల 6న మొదలుపెట్టారు. దీనిలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో రీల్ పోటీలు, వ్యాస రచన పోటీలతో పాటు సర్దార్ఏ150 యువ నాయకుల కార్యక్రమం, 15 ఏళ్ల మొదలు 29 ఏళ్ల వయస్సు వారికి క్విజ్ పోటీ వంటి కార్యక్రమాలు ఉంటాయి. మొదటి దశలో ఈ నెల 31 నుంచి నవంబరు 25వ తేదీ వరకు జిల్లా స్థాయి పాదయాత్రలు చేపడుతారు. ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనూ వరుసగా మూడు రోజుల పాటు వీటిని నిర్వహిస్తారు. దేశంలో అన్ని జిల్లాల్లో ప్రతి రోజూ 8 నుంచి 10 కి.మీ. మేర పాదయాత్ర ఉంటుంది.

# ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్ చేర్చకపోవడం అన్యాయం

- **జలమండలి ఔట్సోర్సింగ్ సిబ్బందిని ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్లో సిబ్బందిని ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్ చేర్చకపోవడం అన్యాయం**
- **తెలంగాణ ఔట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య**



**నేటి సాక్షి ఉప్పల్, అక్టోబర్ 28 :** జలమండలి లోని అధికారులు ఐ ఎం ఎస్ ఐ ఎస్ పోర్టల్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా ని అప్డేట్ చేయడం లో నిర్లక్ష్యం కళ్ళకు కట్టినట్లు కనబడుతుందని తెలంగాణ అవుట్సోర్సింగ్ జేఏసీ అధ్యక్షులు పులి లక్ష్మయ్య, ప్రతినిధి సిద్ధి రాములు స్పష్టం చేశారు. గవర్నమెంట్ వారు ప్రతి ఒక్కరి డేటా ని నమోదుచేయమంటే మాకు ఎలాంటి ఆర్డర్ రాలేదని అంటూనే ప్రతి పర్మినెంట్ ఉద్యోగి డేటా ని ఐ ఎం ఎస్ ఐ ఎస్లో నమోదు చేసుకున్నారు. కానీ అదే జలమండలి లో పని చేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా మాత్రం చేయలేదని, ఇందులో లైన్ మెన్, మీటర్ రీడర్స్, బిల్లు కలెక్టర్ డబ్ల్యూ టి పి, ఎస్ టి పి, క్యూఏటి, ,గార్డెన్ వర్కర్స్, డిపిఓ, సేవరేజ్ వర్కర్స్, పంపు ఆపరేటర్,ఇంకా వివిధ రకాల కార్మికులు సుమారు 5 వేల పై చిలుకు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల డేటా ని ఐ ఎం ఎఫ్ ఐ ఎస్ లో ఐ ఎం ఎఫ్ ఐ ఎస్లో నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 25 లోపు చేయాలని గవర్నమెంట్ ఎంత చెప్పినా వినకుండా వారిది మాత్రం చేసుకున్నారు. ముందు పర్మినెంట్ ఉద్యోగుల జీతాలు ఆపితే అందరూ సక్రమంగా పని చేస్తారని వారు పేర్కొన్నారు. కేవలం 55% ఉద్యోగుల వివరాలు మాత్రమే ఆన్లైన్లో నమోదు చేశారని 45% మంది ఉద్యోగులు ఉన్నారా లేదా అని ఆయన ప్రశ్నించారు వీరికి ఇస్తున్న జీతాలు ఏమవుతున్నట్లు ఏమవుతున్నట్లనే ఆయన ప్రశ్నించారు. ఈ విషయమై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

# ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం

- **జగిత్యాల కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు**
- **ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి**



**నేటి సాక్షి (పూరెళ్ల బాపు)జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన న్యాయస్థాన కోర్టు కు ఎమ్మార్పీఎస్ నేతలు మంగళవారం హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన వస్తుందా సందర్భంగా జాతీయ రహదారు దిగ్బంధం చేయడంలో భాగంగా 2022 సం" ఆగస్టు 3 న కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేశారు. మల్యాల పోలీసులు పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ.2గా నక్క సతీష్, ఏ3 గా సురుగు శ్రీనివాస్, ఏ4,గా బొల్లె అనిల్ పై కేసు నమోదు అయ్యాయి. ఎమ్మార్పీఎస్ నాయకుల తరుపున న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో జిల్లా కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని న్యాయబద్ధమైన మా పోరాటాన్ని వంచి వేయడానికి మాపై కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని తెలిపారు. వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# అర్ధరాత్రి కురిసిన వర్షానికి తడిసి ముద్దయిన వరి ధాన్యం



**నేటి సాక్షి భూమయ్య మెదక్ జిల్లా కొల్చారం :** మెదక్ జిల్లా కొల్చారం : మండలంలోని పలు గ్రామాల్లో కురిసిన భారీ వర్షం వరద నీరు చేరింది. వరి పంట నేల వాలింది కురిసిన అకాల వర్షానికి కోతకు వచ్చిన వరి పంట దెబ్బతింది. ముందస్తుగా నాట్లు వేసి పైర్లను కోసి కల్లాల్లో ఆర బెట్టిన వరి ధాన్యం తడిసింది. రేపోమాపో కోయాల్సిన వరిపైర్లు నేలకొరిగాయి. మండలంలోని వర్షానికి చేతికందిన వరిపంట నేల కొరిగింది. ఏపుగా పెరిగి నేలపై పడిన వరిపంటను ఆందోళన పడుతున్నారు వరి వడ్లు తడిసిపోవడం వల్ల భారీ నష్టం జరిగింది. అనేక ప్రాంతాల్లో అకాల వర్షాలు, ధాన్యం కొనుగోలులో జాప్యం కారణంగా ఆరబెట్టిన వరి ధాన్యం తడిసి ముద్దైంది, నీటిలో కొట్టుకుపోయింది. దీనితో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. వర్ష ప్రభావం: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యం, పొలాల్లో నేలవాలిన వరి, రోడ్లపై ఆరబోసిన ధాన్యం తడిసిపోయాయి. నష్టం: అనుకోకుండా కురిసిన వర్షాలకు తడిసిన వరి ధాన్యం నాణ్యత తగ్గిపోయింది. కొన్ని చోట్ల వర్షం నీటిలో కొట్టుకుపోయాయి. రైతుల ఆవేదన: ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ఆలస్యం కావడం వల్ల రైతులు పొలంలో లేదా కొనుగోలు కేంద్రాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కాపాడుకోలేకపోయారు. టార్పాలిన్లు ఉన్నప్పటికీ అవి కొట్టుకుపోవడంతో ధాన్యం తడిసింది. తక్షణ పరిష్కారం: తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టడానికి ప్రయత్నించినా, తిరిగి వర్షం పడటంతో నష్టం మరింత పెరిగింది. కొనుగోలు కేంద్రాల్లో త్వరగా కాంటా పెట్టడం, తడిసిన ధాన్యాన్ని త్వరగా తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

# మహేశ్వరం ఎమ్మార్వో ఆఫీస్ లో లంచం ఇస్తేనే పనులు చేస్తున్నారు

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ కుమార్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** రంగారెడ్డిజిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని.. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ నవీన్ కుమార్ మాట్లాడుతూ... మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ లో లంచం ఇస్తానే పనులు చేస్తున్నారు అంటూ.. అటెండర్ నుంచి మొత్తం స్టాఫ్ లంచం తీసుకోవడం జరుగుతుందని నిరుపేదలు ఆవేదన కు గురవుతున్నారని ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని డిప్యూటీ తాసిల్దార్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ రేషన్ కార్డుకు ₹1000 నుంచి 4000 రూపాయల దాకా లంచం తీసుకుంటున్నారంటూ ఆరోపించారు. ఉప తాసిల్దార్ మరియు కంప్యూటర్ ఆపరేటర్ చాలా అసభ్యకరంగా మాట్లాడుతున్నారు అని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ అడుగుతే అసభ్యకరంగా మాట్లాడారని తెలియజేశారు ఇలాంటి వాళ్లపైన తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ మరియు అమీర్పేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ అధ్యక్షులు నీగోల బాలరాజ్ తెలియజేశారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డా. పేట భాస్కర్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండల మాజీ జడ్పీటీసీ & ఎంపీపీ సభ్యులు బాదినేని రాజేందర్ – రాజమణి ల సోదరుని కుమారుడు అశోక్ – వైష్ణవిల రిసెప్షన్ వేడుకలు జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో అంగరంగవైభవంగా జరగగా అందులో పాల్గొన్న తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయనతో పాటు ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, మున్నూరుకాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారి శంకర్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, జిల్లా నాయకులు జైశెట్టి రాజిరెడ్డి, సుతారి రాజేందర్, నక్క రాజు, గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు షీటీం పై అవగాహన

## విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి

## ఆకతాయిలు వేధిస్తే వెంటనే పిర్యాదు చేయండి

## ఎస్ఐ. వెంకటేశ్వర్లు




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి, ఉన్నత చదువులు చదువుకోవాలని ఎస్ఐ. వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశానుసారం మిర్యాలగూడ సిఐ కరుణాకర్ సూచనతో పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో షీటీం పై మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి, ఉన్నత చదువులు చదువుకోవాలని, ఎవరైనా ఆకతాయిలు ఇబ్బంది పెట్టినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టం ప్రకారం కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. అనంతరం ఏఎస్ఐ తబిత మాట్లాడుతూ, ఆడపిల్లల విషయంలో ఫోక్సో చట్టం చాలా పకడ్బందీగా పనిచేస్తుందని, ఈ మధ్యకాలంలో అనేక కేసులలో సుదీర్ఘకాలం జైలు శిక్ష పడటం కూడా జరిగిందని, ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన, అసభ్యంగా ప్రవర్తించిన, వెంటనే 100కు ఫోన్ చేసి తెలపాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# గొల్లపల్లి పత్తిమిల్లులో సిసిఐ కేంద్రం ప్రారంభం



**నేటిసాక్షి : జగదేవపూర్ అక్టోబర్ 28 :** రైతులు పండించిన పత్తి పంటను సిసిఐ కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని ఏఎంసి కార్యదర్శి జాన్ వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం జగదేవపూర్ మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గల పత్తి మిల్లులో సిసిఐ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. రైతులు తేమశాతం మించకుండా పత్తిని సిసిఐ కేంద్రానికి తీసుకురావాలని కోరారు. అలాగే ముందుగా రైతులు స్లాట్ బుకింగ్ చేసుకోవాలని చెప్పారు. స్లాట్ బుకింగ్ తర్వాతనే పత్తిని సీసీఐ కేంద్రాల్లో విక్రయించాలని వివరించారు. స్లాట్ బుకింగ్ విషయంలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వ్యవసాయ అధికారులు ఏఎంసీ సిబ్బంది అందుబాటులో ఉన్నారని వారి దృష్టికి రైతులు సమస్యలను తీసుకెళ్లాలని చెప్పారు. ప్రస్తుతం వర్షం పడుతున్న నేపథ్యంలో రైతులు పత్తిని తడవకుండా కవర్లు కప్పుకోవాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ మహేష్, ఏఎంసి డైరెక్టర్ హరినాథ్, పత్తి మిల్లు నిర్వాహకులు బాల్ నారాయణ శ్రీనివాస్, ప్రభాకర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# విరహత్ అలీ జర్నలిస్టు సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలి

**..., టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు..డి రాందాస్**



**నేటి సాక్షి రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 :** ఓ జర్నలిస్ట్ సంఘం నాయకులు విరహత్ అలీ జర్నలిస్ట్ సమాజానికి క్షమాపణలు చెప్పాలని టిడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి రాందాస్ అన్నారు. హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఎన్నికల నేపథ్యంలో టీఎస్ యుడబ్ల్యూజే (ఐజెయు) రాష్ట్ర అధ్యక్షులు విరహత్ ఆలీ జర్నలిస్టులను ఉద్దేశించి విష సర్పాలు, కుట్రలు, బుడ్డ సంఘాలు, బుడార్ ఖాన్లు, కాళ్లలోకి దూరడం వంటి అభ్యంతరకర వ్యాఖ్యలు దురదృష్టకరమని అన్నారు. గతంలో కూడా సంఘాలను, జర్నలిస్టులను కించపరిచేలా విరహత్ అలీ ప్రకటనలు చేశారని గుర్తు చేశారు. విరహత్ అలీ వ్యాఖ్యలను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రంగా రెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని చెప్పారు. ఆయన వైఖరిని జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు సోషల్ మీడియాలో నిరసన వ్యక్తం చేస్తున్నా ఇప్పటివరకు విరహత్ అలీ కానీ ఆ సంఘం పెద్దలు స్పందించకపోవడం బాధాకరమన్నారు. విరహత్ అలీ తన వ్యాఖ్యలపై జర్నలిస్టులకు భేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన కేఎల్ఆర్



- మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ కుటుంబానికి కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.
- జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముస్లిం సోదరులకు సీఎం రేవంత్ రెడ్డి భరోసా

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జిల్ పల్లి మున్సిపాలిటీ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ – ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జమాత్ ఉలెమా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ మౌలానా హాఫీజ్ పీర్ షబ్బీర్ గారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పటం కాంగ్రెస్ కార్యకర్తల్లో మనోధైర్యం పెంచిందని మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, ముస్లిం మైనారిటీ వర్గాల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధికి విశేష కృషి చేసిన మౌలానా హాఫీజ్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ సహా క్యాడర్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కేఎల్ఆర్ భరోసా ఇచ్చారు. జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలోని షహీన్‌నగర్‌లో ఉన్న హాఫీజ్ పీర్ షబ్బీర్ నివాసంలో ముస్లిం సోదరులు, వారి కుటుంబ సభ్యులకు సీఎం రేవంత్ గారు అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు... షబ్బీర్ లేనిలోటు తీర్చలేమన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులకు కిచ్చెన్నగారు ధన్యవాదాలు తెలిపారు.

# తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఫ్రీ గ్యాస్ కలెక్షన్స్ ఇస్తున్నాం

**ఉజ్వాల యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిరుపేదలకు అండగా వంట గ్యాస్ సిలిండర్లు పంపిణీ**

**బిజెపి రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** నిరుపేదలకు అండగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డు ఉండి, గ్యాస్ కనెక్షన్ లేని నిరుపేద మహిళలకు ఉచితంగా ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఇవ్వడానికి నిర్ణయించింది. కావున మీ మీ గ్రామాల్లో అర్హులైన నిరుపేద మహిళలు గ్యాస్ కనెక్షన్ కోసం గ్యాస్ ఏజెన్సీ ఆఫీసులలో సంప్రదించి ఈ మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క పేద కుటుంబం వినియోగించుకోగలరని రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపారు.

# పోలీసు చట్టలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

- ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు
- సూర్య గ్లోబల్ స్కూల్లో పోలీస్ కళా బృందం ప్రోగ్రాం




**నేటి సాక్షి జగిత్యాల టౌన్ (పూరెళ్ల బాపు) :** ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మంగళవారం పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా పోలీస్ కళాబృందం జగిత్యాల జిల్లా టీం జగిత్యాలలో సూర్య గ్లోబల్ హైస్కూల్ లో పోలీసు యొక్క చట్టాలు, సైబరు నేరాలను అరికట్టే విధానం గాంజా నిర్మూలన తదితర వాటిపై పాటల ద్వారా పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ట్రస్మా జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు మాట్లాడుతూ పిల్లలు ఉన్నతమైన చదువులు చదువుకొని అమ్మ, నాన్నకు మంచి పేరు తేవాలని అఖంక్షించారు. సంఘ విద్రోహ శక్తుల నుంచి దూరంగా ఉండాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీం ఏ విధంగా పనిచేస్తోందో పోలీస్ కళాజాత బృందం వివరించారు. అలాగే విధినిర్వహణలో ఉన్న పోలీసు జవాన్లు వీర మరణం పొందిన ఔన్నత్యంపై పాటలు పాడి చైతన్యపరిచారు. పోలీస్ కళాబృందం సభ్యులు గడ్డం రమేష్, బీర్ పూర్, సూర్య గ్లోబల్ హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉదయం 11 గంటలైనా తెరుచుకుని పల్లె దావఖానా.



**నేటి సాక్షి వికారాబాద్ :** వికారాబాద్ జిల్లా దారూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామపంచాయతీ పరిధిలోని పల్లె దవఖాన దవఖాన మంగళవారం ఉదయం 11 గంటలైనా తెరుచుకోలేని స్థితి నెలకొన్నదని స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధరూర్ మండల పరిధిలోని తరిగోపుల గ్రామానికి చెందిన పల్లె దవాఖాన లో సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో వైద్యం అందే విధంగా ఉండాలని పేర్కొన్నారు. కురుస్తున్న వర్షాలకు కారణంగా గ్రామాలలోని ప్రజలు అనారోగ్యాలకు గురి అయ్యే అవకాశం ఉన్నందున పల్లె దవఖానలో వైద్యం అందించేందుకు ఎవరో ఒక సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పల్లె దవఖాన కు వైద్య సిబ్బంది సమయానుకూలంగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు వేడుకున్నారు .

# నవంబర్ చివర్లో సిర్పూర్ పేపర్ మిల్ ఎన్నికలు



- నవంబర్ 3లోపు పూర్తి కార్మికుల జాబితా సిద్ధం
- కార్మికుల హక్కులు కాపాడడం మా బాధ్యత డి సి ఎల్ రాజేశ్వరి
- మేనేజ్‌మెంట్ గైర్హాజరుతో సమావేశం ఉత్కంఠభరితం

**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి అక్టోబర్ 28 :** ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న సిర్పూర్ పేపర్ మిల్ కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల ప్రక్రియకు వేగం లభించింది. ఈ ఎన్నికలను వచ్చే నెల నవంబర్ చివరి వారంలో నిర్వహిస్తామని అదిలాబాద్ జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి రాజేశ్వరి హామీ ఇచ్చారు. మంగళవారం అదిలాబాద్‌లో జరిగిన యజమాన్యం, కార్మిక సంఘాల సమావేశానికి అధ్యక్షత వహించిన డీసీఎల్ మాట్లాడుతూ మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి నవంబర్ 3వ తేదీ లోపు పూర్తి కార్మికుల జాబితా తీసుకుంటామని, అనంతరం తుది జాబితాను ఖరారు చేసి, ఎన్నికల తేదీని ప్రకటిస్తామని వెల్లడించారు. సమావేశానికి మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సాకులు చెబుతూ హాజరు కాలేదు. అయితే రిజిస్ట్రేషన్ నంబర్ 0048 సహా మెజార్టీ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు. అనంతరం 0048 యూనియన్ ప్రధాన కార్యదర్శి ఈర్ల సతీష్ మాట్లాడుతూ యజమాన్యం ఎప్పటికప్పుడు ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తోందని, కార్మికుల హక్కులను నిర్లక్ష్యం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై డీసీఎల్ రాజేశ్వరి స్పందిస్తూ యజమాన్యం తటస్థంగా ఉండకపోయినా, కార్మికుల హక్కులు కాపాడే బాధ్యత మాపై ఉందని, ఎన్నికలు నిర్దేశిత సమయానికి తప్పకుండా జరుగుతాయని స్పష్టం చేశారు. ఈ హామీతో కార్మిక వర్గాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఎన్నాళ్లుగానో సాగిన అనిశ్చితి తొలగి, సిర్పూర్ పేపర్ మిల్‌లో మళ్లీ కార్మిక ఉద్యమానికి నూతన ఊపుని ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. అని యూనియన్ నాయకులు కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు

# రాజుపేటలో ఘనంగా పొంగులేటి పుట్టినరోజు వేడుకలు..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 28 :** కూసుమంచి మండలం రాజుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొర్ర రమేష్ నాయక్ ఆధ్వర్యంలో పాలేరు శాసన సభ్యులు, రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్ర రమేష్ నాయక్ బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పొంగులేటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్ కె మీరా సాహెబ్, యాస సత్యనారాయణ రెడ్డి, ర్యాంకి రెడ్డి,ఎస్ కె హుస్సేన్ పాషా, సంద్ర సైదులు , మందుల ప్రసాద్, ఎల్ ఐ సి వెంకన్న, దాసరి భద్రయ్య, నర్సిరెడ్డి, గోపయ్య, వీరారెడ్డి, సమేష్, చిన్నిరి వీరభద్రం, భూల్యా, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
29 అక్టోబర్ 2025


# పొలాస లో అయిల్ పామ్ పంట పై శిక్షణ కార్యక్రమం



**నేటి సాక్షి జగిత్యాల (పూరెళ్ల బాపు) :** తేది. 28-10-2025 (మంగళవారం ) రోజున జగిత్యాల్ రూరల్ మండలంలోని పొలాస రైతువేదిక నందు ఉద్యాన శాఖ, వ్యవసాయ శాఖ, సహకార శాఖ మరియులోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యంలో, భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ, పెదవేగి శాస్త్రవేత్త డాక్టర్ M. V. ప్రసాద్ గారిచే జిల్లాలోని AEO లకు, సహకార సంఘాల %జజుూ% లకు ఆయిల్ పామ్ పంటపై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం ద్వారా జగిత్యాల జిల్లాలోని ప్రతీ PACS సొసిటీకి 100 ఎకరాల లక్ష్యం కేటాయించడం జరిగిందని, ఇట్టి లక్ష్యాన్ని త్వరిత గతిన సాధించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి గారి ఆదేశాల మేరకు జిల్లాకు నిర్దేశించిన 3750 ఎకరాల లక్షాన్ని సాధించాలని, కొత్త రైతులను గుర్తించాలని సూచించారు. శాస్త్రవేత్త శ్రీ . ప్రసాద్ ఆయిల్ పామ్ పంట సాగు విధానం, దిగుబడి, సమగ్ర సస్యరక్షణ వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పెదవేగి శాస్త్రవేత్త ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి శ్యాంప్రసాద్, వ్యవసాయ అధికారి భాస్కర్,జగిత్యాల్ నియోజకవర్గ ఉద్యాన అధికారి శ్రీమతి కె.స్వాతి, లోహియా కంపెనీ ప్రతినిధులు,వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యాన విస్తరణ అధికారులు, సహకార సంఘాల CEO లు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**నేటి సాక్షి కొమరం భీమ్ ఆసిఫాబాద్ ప్రతినిధిఅక్టోబర్ 28 :** నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా అర్హులకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ వార్డు నెంబర్ 1 లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం, గృహ నిర్మాణ శాఖ పి. డి. వేణుగోపాల్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదల కొరకు ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇండ్లు కేటాయించి గూడు కల్పిస్తుందని తెలిపారు. ఈ నేపథ్యంలో పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేసి ప్రారంభించడానికి సిద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు ఉచితంగా ఇసుకను అందిస్తుందని, నిర్దేశిత విస్తీర్ణంలో నిర్మించుకున్న ఇండ్లకు బిల్లులు విడతల వారీగా లబ్ధిదారుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతిరోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై క్షేత్రస్థాయిలో సందర్శించి లబ్ధిదారులకు అవసరమైన సూచనలు అందించాలని, నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం ఆర్థికంగా వెనుకబడిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మండల సమాఖ్య ద్వారా రుణ మంజూరు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మధుకర్, కాగజ్ నగర్ మున్సిపల్ కమిషనర్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, ఐ కె పి సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యతను పెంచుకొని ఉపాధి అవకాశాలు మెరుగు పరచుకోవాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే




**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధిఅక్టోబర్ 28 :** నైపుణ్యతను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సుప్రభాతం పాఠశాలలో కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉ పాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం క్రింద నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ -ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా నైపుణ్యత శిక్షణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉ పాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం కింద ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యత శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ వారు శిక్షణ ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. ఈ శిక్షణలో కంప్యూటర్ ఆంగ్లభాషపై అవగాహన, ఇతర నైపుణ్యతలపై ఇచ్చే శిక్షణను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని, జీవితంలో స్థిరపడాలని తెలిపారు. దేశంలో ప్రైవేటు రంగంలో అనేక ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని, వాటిని అందిపుచ్చుకోవాలని తెలిపారు. అంతరం అభ్యర్థులకు నైపుణ్యతా శిక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తరాం, తహసిల్దార్ మధుకర్, ఈ జి ఎం ఎం, సాహితీ సంస్థ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసిన నిందితుడి అరెస్ట్

- **స్టాక్స్ మరియు ఐపీఓ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుడి అరెస్ట్**



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి అక్టోబర్ 28 :** తేదీ :05-07-2025 తేదీన కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దారుడు తెలిపిన ప్రకారం,స్టాక్స్ మరియు ఐపీఓ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్. పేరుతో ఒక వ్యక్తి వాట్సాప్ గ్రూప్ సృష్టించి, అందులో 108 మందిని చేర్చి, పెట్టుబడుల పేరుతో ప్రజలను మోసం చేసినట్టు ఇచ్చిన కంప్లైంట్ మేరకు కాగజ్నగర్ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు, ఇందులో బాధితుడు 26 ట్రాన్సాక్షన్స్ ద్వారా 76,50,000 డబ్బును స్టాక్స్ పేరుతో ఇన్వెస్ట్ చేశాడు. జిల్లా ఎస్పీ శ్రీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ టౌన్ సీఐ పోలీస్ సిబ్బంది మరియు డి-ఫోర్-సి బృందం సమన్వయంతో సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని గుర్తించి పట్టుకున్నారు. విచారణలో నిందితుడు ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేసి, పెద్ద మొత్తంలో డబ్బులు రాబట్టినట్టు తేలింది. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వివరాలు 1) అశోక్ కుమార్ క్రియేట్ చేసినటువంటి గ్రూపుల పేర్లు 1) వర్మాస్ బుక్ డిస్కషన్ 2)అలయన్స్ గ్రూప్ లలో 108 మందిని జాయిన్ చేశాడు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. స్టాక్స్ మరియు ఐపిఓ ఆన్లైన్ ఇన్వెస్ట్మెంట్ గ్రూప్ అడ్మిన్ అయినా నిందితున్ని గుర్తించడానికి కృషిచేసిన డి-ఫోర్-సి బృందానికి ,కాగజ్ నగర్ పట్టణ పోలీస్ స్టేషన్ సిఐ ప్రేమ్ కుమార్ ,ఎస్సై సుధాకర్ పోలీస్ సిబ్బందికి మరియు సైబర్ క్రైమ్ బృందానికి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్. ప్రజలకు ఇచ్చే సూచనలు. సోషల్ మీడియాలో పెట్టుబడుల పేరుతో వచ్చే ఆఫర్లను నమ్మవద్దు. అపరిచితులు క్రియేట్ చేసినటువంటి ఎటువంటి గ్రూపులలో ఉండకూడదు. ఆన్లైన్ స్టాక్స్ ఇన్వెస్ట్మెంట్ చేయాలంటే కేవలం అధికారిక మరియు ధృవీకృత ప్లాట్ ఫామ్స్ఉపయోగించాలి. వ్యాపారస్తులు బ్యాంకు ఖాతా లిమిట్స్ పెంపు వల్ల ఆన్లైన్ ఫ్రాడ్స్ ఎక్కువగా జరుగుతున్నాయని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే1930 నంబర్ కి కాల్ చేయండి లేదా www.cybercrime.govin ద్వారా ఫిర్యాదు చేయండి లేదా సమీప పోలీస్ స్టేషన్ను సంప్రదించాలి అని వారు సూచించారు.

# జన్మదిన శుభాకాంక్షలు మదన్ క్రాంతి

## (టిఎస్ఎస్ఓ) తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం అక్టోబర్ 28:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి.. సీనియర్ జర్నలిస్ట్, మరియు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్ కుమారుడు జన్మదిన సందర్భంగా.. శు భాకాంక్షలు తెలియజేసిన మహేశ్వరం నియోజకవర్గం రిపోర్టర్లు అన్వేషణ తెలుగు దినపత్రిక పద్మారావు మున్నూరు కాపు, ప్రజా తీర్పు వై యాదగిరి, హైదరాబాద్ ఎస్టేట్ మహేష్ గౌడ్, గ్లోబల్ న్యూస్ నరసింహ గౌడ్, పోలీస్ నిఘా కిరణ్, చేవెళ్ల రిపోర్టర్ శ్రీపాల్ యాదవ్. తెలంగాణ కానుక రమేష్, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా ఆయురారోగ్యాలు తో నిండు నూరేళ్లు ఉండాలని మహేశ్వరం నియోజకవర్గం రిపోర్టర్లతోపాటు చేవెళ్ల నియోజకవర్గం రిపోర్టర్లు షాద్నగర్ రిపోర్టర్లు తెలియజేయడం జరిగింది

# తురకగూడెం లో ఘనంగా మంత్రి పొంగులేటి పుట్టినరోజు వేడుకలు..



**నేటి సాక్షి పాలేరు , అక్టోబర్ 28 :** కూసుమంచి మండలం తురక గూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.. గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బొడ్రాయి సెంటర్ లో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి అనంతరం 5కేజీ ల కేక్ ను కట్ చేసిన ఒకరికి ఒకరు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో బుర్ర వెంకన్న , కన్నెబోయిన నరేష్ , బుర్ర కృష్ణ , దాసరి నరేష్ , కన్నెబోయిన సురేష్ ,కొమ్ము సుధాకర్ , గణపారపు మల్సూరు , బుర్ర వెంకన్న , కన్నెబోయిన రాజశేఖర్ ,కన్నేబోయిన రవి , కోటమ్మ , పద్మ ,గణపారపు మునేష్ , వినయ్ తదితరులు పాల్గొన్నారు..

# ఎంబిబిఎస్ సీటు సాధించిన ఉద్యమ నాయకుడి కూతురు



**నేటి సాక్షి, నారాయణపేట, అక్టోబర్ 28 :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామానికి చెందిన బి యాదగిరి ప్రజా ఉద్యమాల నాయకుడు ప్రజల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, రైతాంగం తరుపున రైతుల కోసం నిరంతరం పోరాడే వ్యక్తి, తన కూతురు బి స్వప్న ఎంబిబిఎస్ బి స్పందన సీట్ సురభి కాలేజ్ సిద్దిపేట్ లో సాధించడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు అలాగే గ్రామంలో పలువురు అభినందిస్తున్నారు, ఒకవైపు ప్రజా ఉద్యమాల్ని కొనసాగిస్తూ పిల్లల్ని చదివించడం గొప్ప విషయం అని పలువురు అభినందిస్తున్నారు, నేటి పిల్లలు కష్టపడితే మీరు కోరుకున్న లైఫ్ లో స్థిరపడడం జరుగుతుంది, అలాగే తల్లిదండ్రుల పేరును నిలబెట్టిన ఆరవతారని అలాగే గ్రామానికి మన జిల్లాకు కూడా మంచి పేరు వస్తుందని నేటి యువత ఆ విధంగా రాణించాలని ఆ విధంగా పిల్లలు రాణించాలంటే తల్లిదండ్రులు కచ్చితంగా ప్రోత్సహించాలని అన్నారు,